నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
మంగళవారం జులై 09, 2024 www.navatelangana.com



గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలివ్వాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

జిల్లా కలెక్టర్ కార్యాలయం ను ధర్నా, వినతి

నవతెలంగాణ- ములుగు

కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండలం పసర నగరం రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 109/ ఈ /1లో పది ఎకరాలలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలివ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు.ఈ ధర్నా ఉద్దేశించి సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి సర్వేనెంబర్ 109లో పేదలు గుడిసెలు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ భూమిని గత 60 సంవత్సరాలుగా ఇద్దరు భూస్వాములు కోర్టుల చుట్టూ తిరుగుసు ప్రభుత్వ భూమిని ఆక్రమించు కోవడం కోసం ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇట్టి భూమిని జూన్ 27 ,2022న అప్పటి కలెక్టర్ కష్ణ ఆదిత్య ఇన్చార్జి పిఓ ఈ భూమి పూర్వపరాలు పరిశీలించి ఇది తుంగతుర్తి వెంకట శాస్త్రి మిగులు భూమిని ఇది ప్రభుత్వ భూమి ఇది ఈ భూస్వాములకు సంబంధం లేదని తాసిల్దార్ ను స్వాధీనపరచుకొని పబ్లిక్ ప్రాపర్టీ కోసం వినియోగించుకోవాలని తీర్పు ఇచ్చినాడన్నారు. ఇలాంటి సందర్భంలో భూస్వాములకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ పేద ప్రజల సమీకరించి ఈ భూమిలో గుడిసెలు వేయడం జరిగిందనీ పేదలు పక్కా ఇల్లు నిర్మించుకోకుండా భూస్వాములు అడ్డు తగులుతున్నారని పేర్కొన్నారు. వెంటనే భూస్వాముల దాడులు ఆపాలని, ప్రభుత్వం పేదలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ యొక్క భూమి పూర్వపురాలు పరిశీలించి పట్టాలు ఇవ్వాల్సిందిగా మరియు పక్క ఇల్లు నిర్మించవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం .ధర్నా అనంతరం కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పొదిళ్ల చిట్టిబాబు, రత్నం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, ఎండి గఫూర్ పాషా, గొంది రాజేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, సిపిఎం నాయకులు సోమ మల్లారెడ్డి, అంబాల మురళి, ముమ్మిడి ఉపేంద్ర చారి, జిట్టబోయిన రమేష్, బ్రహ్మాచారి, పల్లపు రాజు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కారం రజిత, మంచాల కవిత, గుడిసె వాసుల నాయకులు కందుల రాజేశ్వరి పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి రక్షించాలి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

నవతెలంగాణ-సంగెం

ప్రతీ ఒక్కరు ఖాళీ స్థలాలలో మొక్కలు నాటాలన్నారు.మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ చాలా ముఖ్యమని, మొక్కల సంరక్షణ బాధ్యతను అధికారులతో పాటు స్థానికులు కూడా తీసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని కాపులకనపర్తి గ్రామంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని, గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని తెలిపారు.మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ చాలా ముఖ్యమని, మొక్కల సంరక్షణ బాధ్యతను అధికారులతో పాటు స్థానికులు కూడా తీసుకోవాలని కోరారు.భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత వాతావరణం కల్పించడానికి మొక్కలు పెంచడం మనందరి బాధ్యత అన్నారు.మొక్కలు నాటడం వల్ల వర్షాలు విస్తారంగా కురుస్తాయని,రైతులకు పంటలు బాగా పండుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి కౌసల్యాదేవి,మండల స్పెషల్ ఆఫీసర్ వేదవతి,ఎంపీడీవో రవీందర్, స్థానిక స్పెషల్ ఆఫీసర్ కొమురయ్య ఈజీఎస్ అధికారులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలి

నవతెలంగాణ-వరంగల్



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన వినతులను త్వరితంగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ డా సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల తమ సమస్యలపై కలెక్టర్ కు మొత్తం (118) విన తులు సమర్పించారు. రెవిన్యూ శాఖకు సంబం ధించినవి (76), పౌర సఫరాల శాఖ 5, జిడబ్ల్యూ ఎంసీ 5, విద్యాశాఖ 3, డిఆర్డీఓ 3, వైద్య ఆరో గ్య శాఖ 1, ఇతర శాఖలకు సంబంధించినవి (25), మొత్తం 118 దరఖాస్తు లను జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డీఆర్డీఓ కౌస ల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి లతో కలిసి స్వీక రించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట గడువులోగా పరిష్క రించా లని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూ తగాదాలతో మాజీ సర్పంచ్ దారుణ హత్య

నవతెలంగాణ - రాయపర్తి



మండలంలోని బురహన్ పల్లి గ్రామ మాజీ సర్పంచి దారుణ హత్యకు గురయ్యాడు. గ్రామంలోని ఓ వ్యక్తితో ఉన్న భూ తగాదాలు, పాత కక్ష్యలే హత్యకు దారి తీశాయని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన (తాజా) మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ రావు (56) గత కొన్ని సంవత్సరాల క్రితం గ్రామ శివారులో కొంత భూమిని కొనుగోలు చేశాడు. లావాదేవిల విషయంలో గొడవలు జరగగా అదే భూమిని గ్రామానికి చెందిన పల్లె మల్లేష్ కొనుగోలు చేశాడు. నాటి నుంచి ఇరువురి మధ్య మనస్పర్ధలు చెలరేగి గోడవలు జరుగుతున్నాయి. కాగా గతంలో దేవేందర్‌రావు పల్లె మల్లేష్ ను తన ఇంట్లోకి తీసుకెళ్లి చిత్రహింసలకు చేసి దారుణంగా కొట్టగా అతడు ప్రాణాలతో బయటపడగా దేవేందర్‌రావు జైలు పాలయ్యాడు. ఆదివారం రాత్రి దేవేందర్ రావు ఇంట్లో ఒంటరిగా ఉండడం గమనించిన దుండగులు ఇంట్లోకి చొరబడి అతడి తలపై పెద్ద సుత్తితో బాధి అతి కిరాతకంగా హత్య చేశారు. ఘటనా స్థలాన్ని వెస్ట్ జోన్ డీసీపీ రాజమాహేంద్ర నాయక్, సీఐ సూర్యప్రకాష్, ఎస్సై సందీప్ పరిశీలించారు. మృతుడికి భార్య ఉమాదేవి, కొడుకు అఖిల్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి కుమారుడు నిఖిల్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పేకాట స్థావరం పై పోలీసుల దాడి

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని అన్నారం షరీఫ్ లో ఆదివారం అర్ధరాత్రి గుండ నాగేందర్ ఇంటి దగ్గర డబ్బులు పెట్టి పేకాట అడుతున్నారనే సమాచారం మేరకు ఎస్సై జి. వెంకన్న నాయక్ తన సిబ్బంది తో వెళ్లి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు రాపోలు యాకయ్య,ఎస్కే రియాజ్, డికొండ కుమార్, కొండ వెంకన్న,ఎం డి అమ్జాద్ పాష తదితరుల నుండి రూ: 12020/- నగదు మరియు మూడు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్,లింగమూర్తి,పెద్ద రాజు,చిన్న రాజు,వెంకట్రాం తదితరులు పాల్గొన్నారు.

గుడిసె వాసులకు సౌకర్యాలు, హక్కు పత్రాలు కల్పించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబ శివ

నవతెలంగాణ-వాజేడు



గత 10 నెలలుగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నపుడు పేదల పక్షాన మాట్లాడి అధికారంలో వచ్చాక పట్టించుకోకుండా ఉందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలని, గుడిసె వాసులకు హక్కు పత్రాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి,విద్యుత్, మంచినీరు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు,నాయకులు గుగ్గిళ్ల దేవయ్య, జెజ్జరీ దామోదర్, బచ్చుల కష్ణబాబు, పాయం కుమారి, బచ్చల సౌమ్య, శాంతకుమారి, కుర్సం ప్రవీణ్, కారం బులక్ష్మి, రామకష్ణ, ఆనంద్,గొంది ప్రసాద్, తదితరలు పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధంగా లక్ష్య సాధనకు కృషి చేయాలి

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

నవతెలంగాణ-వరంగల్



వన మహోత్సవంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యా లను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి వన మహోత్సవంలో నాటే మొక్కల పురోగతిపై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024 సంవత్సరంలో జిల్లా అధికారులు శాఖల వారీగా వన మహోత్సవంలో భాగంగా నా టాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాలను గు ర్తుచేస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు.వర్షాకాలం ప్రారంభమై నందున విరివిగా మొక్కలు నాటాలని దీన్ని ప్రాధాన్యత అంశంగా తీసుకొని నిర్దిష్ట గడువు లోపు లక్ష్యం పూర్తి చేయాల న్నారు. లక్ష్యసాధన కోసం అనువైన స్థలాలను గుర్తించి మొక్కలు నాట డంతో పాటు జియో ట్యాగింగ్ పూర్తిచే యాలని, ఏకకాలంలో ఈ పనులు జరగాలని కలెక్టర్ ఆదే శించారు అటవీ శాఖ ద్వారా 50 వేలు, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ 6.14 లక్షలు, పంచాయతీ రాజ్ 7 లక్షలు, నీటిపారుదల శాఖ 13 వేల 967 , వ్యవసాయశాఖ లక్ష, ఉద్యానవన,పట్టుపరిశ్రమ ల శాఖ ద్వారా 1.62 లక్షలు, ఎక్సైజ్ శాఖ 95 వేలు, మున్సిపాలిటీల ద్వారా 6.98 లక్షలు, విద్యా శాఖ 50 వేలు, పశు సంవర్ధక శాఖ 38,400, పరిశ్ర మల శాఖ 6 వేలు, గనుల శాఖ 8, 400, మొకలు నాటడానికి ప్రణాళిక చేసినట్లు వివరించారు. స్థలాల ఎంపిక జాగ్రత్తగా చేయాలని, నాటడమే కాక వాటి నిర్వహణ, సంరక్షణకు అనువుగా ఉండేట్లు చూడాలన్నారు.వన మహోత్సవ కార్యక్రమం ప్రగతి గురించి రోజువారీగా నివేదికలు సమర్పించడంతో పాటు వివరాలు వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలకు రూపొందించిన సమయంలో జిల్లా మంత్రులను, ప్రజా ప్రతినిధులను ఆహ్వానిం చాలని, గ్రామీణ ప్రాంతాల్లో మండల ప్రత్యేక అధి కారులు పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ వర్గాలను భాగస్వాములు చేయాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ మా ట్లాడుతూ ఈ సంవత్సరం వన మహోత్సవ ములో జిల్లా మొక్కలు నోటే లక్ష్యాన్ని సమష్టిగా కషి చే యాలన్నారు. చనిపోయిన మొక్కల స్థానం లో కొత్త మొక్కలు నాటాలన్నారు. అవెన్యూ ప్లాంటేష న్ కి ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలన్నారు. సైట్, లొకేషన్, నర్సరీలవారీగా కార్యక్రమం పూర్తికి టై అప్ చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎం హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ తదితరులు పాల్గొ న్నారు.



బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

- **ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ నిర్వహణపై సమీక్షా సమావేశం**
- **జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్**

నవతెలంగాణ- ములుగు

జూలై 1 నుంచి 31 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ లో పోలీస్ అధికారులు , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బందితో జిల్లాలో ములుగు, ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలో రెండు టీమ్ లు ఏర్పాటు చేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ -ఎక్స్ నిర్వహణపై జిల్లా ఎస్పి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం వివిధ విభాగాల అధికారులతో కలిసి ఎస్పి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలు తప్పిపోయిన వారు,అనాథ పిల్లలు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో పనిచేస్తూ, వదిలివేయబడిన పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు, బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే, అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించాలని తెలిపారు. ప్రజలను కోరుతూ జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా స్థానిక పోలీసు లకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ముస్కాన్ పోలిసు నోడల్ ఆఫీసర్ గా డిఎస్పి రాములు , జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత లేనినా, సిడబ్ల్యూసీ చైర్మన్ వసుధ , డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఓంకార్, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రమాదేవి, ఎస్ఐ డిసిఆర్బి షైక్ మస్తాన్, పోలీస్ అధికారులు, డిసిపియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుంచి ఒక ఇన్నోవేటర్ తయారు కావాలి

- **నూతన ఆవిష్కరణలకు ములుగు జిల్లా వేదిక కావాలి**
- **కలెక్టర్ దివాకర టి.ఎస్.**
- **ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్**

నవతెలంగాణ - ములుగు



ప్రతి ఇంటి నుంచి ఒక ఇన్నోవేటర్ తయారు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. పేర్కొన్నారు. ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరించి, నూతన ఆవిష్కరణలకు ములుగు జిల్లా వేదికగా నిలవాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం పై అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. చదువు వయస్సుతో పనిలేదని, ప్రతి ఒక్కరూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. విద్యాశాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు పాఠశాలలతో పాటు గ్రామాల్లో ఈ కార్యక్రమం పై విస్తతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలోని ఔత్సాహికులు ఆవిష్కరణలతో తమ ప్రతిభకు పదును పెట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణుల ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలతోపాటు తదితర ఆవిష్కరణలను ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. వాటికి సంబంధించిన ప్రదర్శనకు గల రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫోటోలు, 100 పదాలతో రాసి ఆసక్తి గల వారు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నంబర్ 9100678543 కు పంపాలని సూచించారు. వృత్తి, ఊరు పేరు, జిల్లా పేరుతో వివరాలతో ఆగస్టు 5వ తేదీలోగా పంపించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, సి హెచ్ మహేందర్ జి, ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా అధికారులు, ఈడిఎం దేవేందర్, టీఎస్ఐసి జిల్లా కోఆర్డినేటర్ దుప్పటి భరత్ తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ -ములుగు



అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే పెంచాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఆలోపు రిటైర్మెంట్ ప్రక్రియ నిలిపి వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట రెడ్డి డిమాండ్ చేశారు.కలెక్టర్ కార్యాలయం ముందు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి.మూడో రోజు దీక్షలకు మద్దత్తు తెలుపుతూ వెంకట రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ ల న్యాయమైన డిమాడ్ల ను మంత్రి జోక్యం చేసుకొని వెంటనే పరిష్కరించాలని కోరారు. 40 ఏండ్లు సర్వీస్ చేసిన వారిని ఎలాంటి గుర్తింపు లేకుండా పంపడం ఏంటన్నారు. అంగన్వాడీ ల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సిపిఎం అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, వ్యకస జిల్లా ఉపాధ్యక్షులు పి చిట్టిబాబు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్, సీఐటీయూ నాయకులు ఉపేంద్రచారి, రమేష్, బ్రహ్మాచారి,కవిత, రజిత అంగన్వాడీలు సరోజన,సరిత,జమున రాణి, రుక్మిణి, మంజుల,సూరమ్మ, పార్వతి, వెంకటేశ్వరి, సాంబలక్ష్మి, నాగరత్నం, వెంకట లక్ష్మి, చంద్రకళ పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టం నిర్వీర్యానికి బీజేపీ కుట్ర

- **పనులు చేసి 8 వారాలు గడుస్తున్నా కూలీలకు అందని సొమ్ములు**
- **వ్యాకాస జిల్లా అధ్యక్షులు గ్యానం వాసు**

నవతెలంగాణ-వెంకటాపురం



ఉపాధి హామీ చట్టం నిర్వీర్యానికి బిజెపి ప్రభుత్వం కుట్ర పందుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గ్యానం వాసు ఎద్దేవా చేశారు. రెండు నెలలుగా ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలతో సొమ్ములు చెల్లించకపోవడంతో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గ్యానం వాసు మాట్లాడారు. ఏప్రిల్. మే నెలలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసిన 6, 201 మంది కార్మికులకు రెండు నెలలైనా వారికి చెల్లించాల్సిన సుమారు రూ. మూడు కోట్ల కూలీసొమ్ములు చెల్లించడంలో జాప్యం చేస్తున్నారన్నారని విమర్శించారు. పనులు చేసి ఎనిమిది వారాలు గడుస్తున్నా వారికి నేటికీ పే స్లిప్పులు ఇవ్వకపోవడంతో ఎంత కూలీల సొమ్ములు వచ్చాయో తెలియని అయోమయ పరిస్థితి దాపురించిందన్నారు. తీవ్రమైన ఎండలో అరకోరా వసతుల మధ్య కూలీ పనులు చేసిన కార్మికుల కు కూలీ చెల్లింపు లు చేయడంతో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. వెంటనే కూలీ సొమ్ములు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనులు చేసిన కుటుంబాలకు సొమ్ములు చెల్లించే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వారం రోజుల్లో పే స్లిప్పులు అందజేస్తామని ఏ పి ఓ హామీని ఇచ్చారు.2 వారాల్లో కూలీ పని చేసిన కూలిలకు వేతనం అందేలా ఉన్నతాధికారుకారుల దృష్టికి తీసుకుని వెళ్లి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీనిచ్చారు.ఈ ఆందోళనలో ఉపాధ్యక్షుడు కుమ్మరి శ్రీను,రైతు సంగం జిల్లా నాయకులు ఆదినారాయణ, హర్షవర్ధన్, సావిత్రి,విజయ్ అనిల్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యత:డా॥యమున

నవతెలంగాణ-మంగపేట



వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు యమునా అన్నారు. సోమవారం మండలంలోని మొట్లగూడెం గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జ్వర పీడితులకు గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలను నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 47 మందికి రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపింది. ముగ్గురు మధుమేహ వ్యాధి గ్రస్తులు, 11 మంది జ్వర పీడితులను గుర్తించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వెల్లడించింది. వర్షాకాలంలో మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని దోమతెరలను వినియోగించాలని వ్యాధులు రావడానికి గల కారణాలను గ్రామస్థులకు తెలిపి ఆరోగ్య రక్షణ పై అవగాహన కలిగించినట్లు యమున తెలిపింది. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ రాంబాయి,ఏఎన్ఎం సీతమ్మ ఆశా వర్కర్లు సాంబలక్ష్మి, యజ్ఞమ్మ పాల్గొన్నారు.



మూడు కొత్త చట్టాలను సవరణ చేయాలి

- **బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ముందు నిరసన**
- **బార్ అసోసియేషన్ అధ్యక్షులు మస్రగాని వినయ్ కుమార్**

నవతెలంగాణ -ములుగు

ములుగు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కోర్ట్ ముందు కొత్త చట్టాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మసరగాని వినయ్ కుమార్ మాట్లాడుతూ సామాన్య ప్రజానీకానికి, కాక్షిదారులకు అనధికారికంగా న్యాయవాదులకు జ్యూడిషల్ కీ సంబంధించిన వర్గాలకు ఎంతో క్లిష్టంగా ఉన్న నూతన చట్టాలు 1) భారతీయ న్యాయ సంహిత 2) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 3) భారతీయ సాక్ష అదినియం ఈ చట్టాలను సవరించాలని అన్నారు. మెజారిటీ వర్గం దీనిపైన తీవ్రమైన అభ్యంతరాలను వ్యతిరేకిస్తున్న సందర్భంగా కొత్త న్యాయ చట్టాలను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాన్ని చెపట్టి కోర్ట్ సెషన్ రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే సునీల్ కుమార్, సీనియర్ న్యాయవాదులు వై నర్సిరెడ్డి, ఎం వెంకటేశ్వర్లు, బి స్వామిదాస్,డి రాంసింగ్, బి. ప్రతాప్, ఓ. రాజేందర్, ఎమ్. విజయ్ కుమార్, ఎమ్ . అశోక్, ఎండీ. మనసుర్ అలీ, బి. నవత, పి. అర్చన పాల్గొన్నారు.



రోడ్డు మరమ్మత్తులు చేయండి

నవతెలంగాణ-కాశిబుగ్గ

37వ డివిజన్ లో ని ఖిలా వరంగల్ ప్రధాన రహదారి నుండి హనుమాన్ గుడి వరకు రోడ్డు మరమ్మత్తులు చేయాలని కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్లులో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు కోట ప్రధాన రహదారి వాకింగ్ గ్రౌండ్ నుండి హనుమాన్ గుడి వరకు మరియు హనుమాన్ గుడి నుండి స్తంభంపల్లి మెట్ల దర్వాజా వరకు రోడ్డుపైన పడిన గుంతలను పూడ్చాలని సోమవారం మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ప్రధాన రహదారిలో గుంతలు పడడం వలన ప్రజలు వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు వర్షాకాలం కావడంతో రోడ్డుపై గుంతల్లో వర్షపు నీరు నిలిచి ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మత్తుపనులు చేయాలని విజ్ఞప్తి చేశారు .కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు విజయ్, ధర్మరాజు, ఉమేష్, అరుణ్ కుమార్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జ్యోతిబసు జయంతి

నవతెలంగాణ-హనుమకొండ డెస్క్

హనుమకొండ జిల్లా కార్యాలయంలో జ్యోతిబసు జయంతి కార్యక్రమం సోమవారం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు, జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి హాజరై మాట్లాడారు. సీపీఐ(ఎం)లో ప్రముఖులు, స్వతంత్ర సమరయోధులు ప్రజానాయకుతు జ్యోతి బసు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్, దీప, నాయకులు డి రాజేందర్, మంద మల్లేశం, నిమ్మల విజేందర్, మాదరాజు రామ, కదారి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం

నవతెలంగాణ-హనుమకొండ డెస్క్

మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా డీఎఫ్ఓకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మత్స్య శాఖా అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ... మత్స్యకారుల సమస్యలను పరి ష్కరించాలని డిమాండ్ చేసారు. గత పది సంవత్సరాల నుండి అమలు చేస్తున్న ఉచిత చేపలు, రొయ్య పిల్లలు వంపిణీ నీ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా అమలు చేయాలన్నారు. టెండర్ల పద్ధతిలో కాకుండా నేరుగా మత్స్య సొసైటి బ్యాంక్ ఖాతాలో నగదు జమ చేయాలన్నారు పది సంవత్సరాలుగా ఉచిత చేప పిల్లల పంపిణీపై న్యాయ విచారణ జరిపించి బాదితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. .ప్రతి మండల కేంద్రంలో, గ్రేటారు వరంగల్ పరిధిలో కార్పొరేషన్ డివిజన్‌లలో అధునాతనమైన చేపల మార్కెట్ల నిర్మించాలని కోరారు. 10 ఎకరాల స్థలం కేటాయించి రూ. 50 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో హెూల్ సేల్ చేపల మార్కెట్ నిర్మించాలని కోరారు. మత్స్యకార్మికుల సమస్యలన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ ముదిరాజ్, రాష్ట్రకమిటీ సభ్యులు జునిగారి దుర్గయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నీలం భాను చందర్ లు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలు @3వరోజు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

అంగన్‌వాడీ టీచర్లకు రూ.2లక్షలు, హెల్పర్ కు రూ.లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాల సముద్రంలోని ఏకశిలా పార్కు వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 3వరోజు కొనసాగాయి. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు నష్టపరిచే జీవో 10ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే కొత్త జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా నిధులు తగ్గించడం ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకుండా ఉండడం సరి కాదని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పి. మీనా, పి. రజిత, జే మమత, ఆర్. సరోజన, ఎం. మణెమ్మ, పి. సుగుణ, విజయమ్మ జి రాజమ్మ, టీ కాంతమ్మ, కౌసల్య, పూలమ్మ లతోపాటు అంగన్వాడి లు తదితరులు పాల్గొన్నారు.

'మధ్యాహ్నం భోజనం అందించాలి'

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని ఏబీఎస్ఎఫ్ నాయకులు కోరారు. సోమవారం హన్మకొండ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. అనంతరం ఏబీఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడారు. పిసిసి అధ్యక్షులుగా సీఎం రేవంత్ ఉన్నప్పుడు విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేడు మాట్లాడకపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్, ఎంఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్, సాయి కిరణ్, వెంకటేష్, సురేష్, రవి, నవ్య, ప్రవళిక, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలి జిల్లా కమిటీలో ఐదుగురికి చోటు

నవతెలంగాణ-కమలాపూర్

హనుమకొండ జిల్లా పద్మశాలి కమిటీలో కమలాపూర్ మండలానికి చెందిన ఐదుగురికి చోటు దక్కింది. సోమవారం పద్మశాలి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులుగా బచ్చు ఆనందం, ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకటేశ్వర్లు ఎన్నిక కాగా కమలాపూర్ మండలం నుండి ఉపాధ్యక్షులుగా పోరండ్ల రమేష్, కార్యదర్శిగా తుమ్మ శోభన్ బాబు, ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా వెంగళ బాలకష్ణ,ఆడెపు రాజ్ కుమార్ లకు అవకాశం కల్పించారు. జిల్లా కమిటీలో ఎన్నికైన కార్యవర్గానికి పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి తవుటం రవీందర్, కమలాపూర్ మండల అధ్యక్షులు బొప్పు శివశంకర్, ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ పోరండ్ల రమేష్, కమలాపూర్ పట్టణ కమిటీ అధ్యక్షులు బైరీ దశరథం అభినందనలు తెలిపారు.

12న చలో కలెక్టరేట్ : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-నయీమ్ నగర్

విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న చలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్ ,మంద శ్రీకాంత్ పిలుపునిచ్చారు. సోమవారం రాంనగర్ లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో వారు మాట్లాడారు. దాదాపు రూ.7500 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలు సరిగా లేవన్నారు. ఎస్ఎంహెచ్ హాస్టల్స్‌కు, ఎస్సీ ఎస్టీ బీసీ గురుకులాలకు సొంత భవనాలు లేవన్నారు. ప్రతి మండలానికి రెగ్యులర్ ఎంఈఓను నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పరిమళ, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్ ,సాయి ,రాకేష్ రెడ్డి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

నోట్, హ్యాండ్ బుక్స్ ద్వారా బోధన అందించాలి

నవతెలంగాణ-కమలాపూర్

ఉపాధ్యాయులు టెస్ట్ బుక్స్ ,నోట్ బుక్స్, హ్యాండ్ బుక్ ద్వారా విద్యా బోధన అందించాలని జిల్లా అధికారి గుణాత్మక విద్య సమన్వయకులు ఏ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఎంపీపీ ఎస్ గూడూర్, ఎంపీపీ ఎస్ టాకీస్ ఏరియా, ఎంపీపీ ఎస్ శనిగరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఆయన మాట్లాడారు. అనంతరం శనిగరం జడ్పీహెచ్ఎస్‌లో మొక్కలు నాటారు. అనంతరం కేజీబీవి పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో వారి సామర్థ్యాలపై చర్చ పద్ధతి ద్వారా తెలుసుకున్నారు. ఎస్ఆర్పి పిడబ్ల్యుసి పవన్ కుమార్ సీఆర్పీలు శ్రీనివాస్ కరుణ తదితరులు పాల్గొన్నారు.

దామెర మండల ప్రత్యేక అధికారిగా మాధవి లత

నవతెలంగాణ-దామెర

దామెర మండల స్పెషల్ ఆఫీసర్‌గా మాధవి లతను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మాధవి లత సోమవారం దామెర ఎంపీడీవో కార్యాలయంలో డ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాధవి లతకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుమ్మడి కల్పన, ఏపీవో శారద ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఉమ్మడి వరంగల్‌లో ఐదుగురికి

రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులు

పేరు	కార్పొరేషన్ చైర్మన్
జంగా రాఘవరెడ్డి	తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్
మహ్మద్ రియాజ్	తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్
పొదెం వీరయ్య	తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ
అయితా ప్రకాశ్‌రెడ్డి	తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్
ఇనుగాల వెంకట్రామిరెడ్డి	కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ (కుడా)
బెల్లయ్యనాయక్	తెలంగాణ స్టేట్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 6గురు కాంగ్రెస్ నేతలకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులు దక్కాయి. వీరందరినీ రెండ్రోజుల్లో బాధ్యతలు స్వీకరించాల్సిందిగా మౌఖిల ఆదేశాలిచ్చినట్లు సమాచారం. దీంతో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి సోమవారం సాయంత్రం హన్మకొండలోని 'కుడా' కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. 'ఇనుగాల' పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డారు. పరకాల నుండి రేవూరి ప్రకాశ్‌రెడ్డికి పార్టీ టికెట్ ఇవ్వడంతో 'ఇనుగాల' ఆయన విజయానికి తిరిగారు. దీంతో పార్టీకి విధేయత ప్రకటించడంతో ఆయనకు ఈ పదవిని ఇచ్చారు. రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో జంగా రాఘవరెడ్డికి తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా ఎంపికయ్యారు. 'జంగా' జనగామ డిసిసి అధ్యక్షులుగా గతంలో పనిచేశారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డారు. ఈ నేపథ్యంలో 'జంగా'కు చైర్మన్ పదవిని ఇచ్చారు. వరంగల్ నగరానికి చెందిన మహ్మద్ రియాజ్ తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా ఎంపికయ్యారు. తెలంగాణ ఉద్యమంలో, విద్యార్థి ఉద్యమంలో రియాజ్ కీలక పాత్ర పోషించారు. ములుగు నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య తెలంగాణ రాష్ట్ర అటవీ సంస్థ చైర్మన్‌గా ఎంపిక చేశారు. 'పొదెం' గతంలో ములుగు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో భద్రాచలం నుండి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తాజా ఎన్నికల్లో ఓడిపోయారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకపోయినా పార్టీకి విధేయుడిగా వుండడంతో 'పొదెం'కు రాష్ట్రస్థాయి చైర్మన్ పదవి దక్కింది. భూపాలపల్లి డిసిసి అధ్యక్షులు అయిత ప్రకాశ్‌రెడ్డికి తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపిక చేశారు. ప్రకాశ్‌రెడ్డి మంథని నియోజకవర్గానికి చెందిన నేత. భూపాలపల్లి జిల్లాలో కష్టకాలంలో పార్టీకి అధ్యక్షుడిగా వుండి పార్టీని ముందుకు నడిపంచచరు. ఈ క్రమంలో ఆయనకు రాష్ట్రస్థాయి చైర్మన్ పదవి లభించింది. బెల్లయ్యనాయక్‌ను తెలంగాణ స్టేట్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా ఎంపిక చేశారు. బెల్లయ్యనాయక్ గిరిజనుల ఉద్యమంలో, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. మహబూబాబాద్, డోర్నకల్ పార్టీ టికెట్‌నాశించిన దక్కలేదు. మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ టికెట్ ఆశించినా రాలేదు. ఈ క్రమంలో బెల్లయ్యనాయక్‌కు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవిని కట్టపెట్టారు.

'కుడా' చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన 'ఇనుగాల'



ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ - శాయంపేట

స్థానిక ప్రజా ప్రతినిధులు పదవుల కోసం చూడకుండా ప్రజలతో మమేకమై ఉన్నప్పుడే ప్రజలే పట్టం కట్టబెడతారని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఎంపీటీసీలు, సర్పంచ్లకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఎంపీడీవో ఫణిచంద్ర అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జీఎస్ఆర్ పాల్గొని మాట్లాడారు. రాజకీయ నాయకులకు పదవీ విరమణ వీడ్కోలు ఉండదని, శక్తి ఉన్నంతకాలం ప్రజలకు సేవలు అందిస్తూ పని చేయాలని సూచించారు. 2023లో ప్రజలు తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని, పనితనాన్ని బట్టి ప్రజలే నాయకులకు పదవులు కట్టబెడతారని అన్నారు.



మూడంచల విధానాన్ని ఎన్టీఆర్ ప్రవేశపెట్టగా క్రమేపి 5 అంచల విధానం రావడంతో ఎంపీటీసీ, జడ్పిటిసి పదవులు వచ్చాయని, కానీ నిధులు రాకపోవడంతో ఆ పదవులు అలంకారప్రాయంగా ఉన్నాయని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి దష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలో బిల్లు ప్రవేశపెట్టిన ఎన్డీఏ ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో రూ.7 లక్షల కోట్లు ఖర్చు అయిన ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిలకు పెండింగ్ బిల్లులు ఇప్పిస్తా నని భరోసా ఇచ్చారు. హైబత్‌పల్లి మాజీ సర్పంచ్ స్మశాన వాటిక కట్టినప్పటికీ బిల్లు రాకపోవడంతో ఆత్మ హత్య చేసుకోగా అదే స్మశాన వాటికలో ఆయన శవాన్ని కాల్చేసినట్లు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. శాయంపేట మండలానికి 108 వాహనం కోసం 30 లక్షలు డిఎంహెచ్ఓకు అందజేసిన ఇప్పటివరకు వాహనం కొనుగోలు చేయలేదని అన్నారు. మండలంలో మిగిలిన లింకు రోడ్ల కొరకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దష్టికి తీసుకెళ్లానని, అతి త్వరలో నిధులు మంజూరు చేస్తానని అన్నారు. అనంతరం ఎంపీటీసీలు, సర్పంచులను పూలమాలలు, శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ డిఈ లింగారెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మొరం తవ్వాకాలపై కదిలిన యంత్రాంగం

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని మైలారం గుట్టల్లో మొరం తవ్వకాలపై సోమవారం మైనింగ్, రెవెన్యూ అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. మైలారం గుట్టల్లో మొరం తవ్వకాలు నిలిపివేయాలి అనే కథనం నవతెలంగాణలో ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనంపై స్పం7దించిన గ్రామ మాజీ సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్ హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జెసి వెంకట్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. జెసి ఆదేశాల మేరకు మైనింగ్ ఆర్ ఐ చంద్రకళ, సర్వేయర్ పూర్ణ, శాయంపేట ఎమ్మార్వై శరత్ కుమార్, ఏఆర్ఐ హుస్సేన్, సర్వేయర్ స్టాలిన్ సోమవారం మైలారం గుట్టల వద్దకు చేరుకొని మొరం తవ్వకాలను గుర్తించి, మొరం తవ్విన ప్రాంతాన్ని కొలతలు తీశారు. సుమారు 1500 క్యూబిక్ మీటర్ల మొరం తవ్వకాలు జరిపినట్లు అధికారులు గుర్తించారు. మొరం తవ్వకాలు జరిపిన వారికి జరిమానా విధిస్తూ నోటీసులు జారీ చేస్తామని మైనింగ్ అధికారులు తెలిపారు. మొరం తవ్వకాలకు వినియోగించిన వాహనాలపై జరిమానా విధించనున్నట్లు తెలిపారు.

చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. వర్షాకాలంలో డయేరియా ప్రబల కుండా 'స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్' కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. సోమవారం కాన్ఫరెన్స్ హాల్‌లో అడిష్ నల్ కలెక్టర్‌లు వెంకట్ రెడ్డి, రాధికా గుప్తా, డీఎంహెచ్ఓ బి సాంబశివరావు, సిపిఓ సత్య నారాయణ రెడ్డి ఇతర జిల్లా అధికారులతో కలసి సంబంధిత వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డయేరియా నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు ఆగస్టు 31 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి ఐదేళ్ల లోపు పిల్లల వివరాలు సేకరించాలని అన్నారు. అతిసారా రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, పరకాల ఆర్ డి ఓ నారాయణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-ఆత్మకూరు

పదవి ముగిసిన సందర్భంగా ఆత్మకూరు ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపిటిసి సభ్యుల పదవి కాలం ముగియడంతో వారికి పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అంతకు ముందు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాదేశిక ప్రజా ప్రతినిధులు ఐదు సంవత్సరాలు మండల అభివృద్ధికి, ఆయా గ్రామాల అభివద్ధికి నిరంతరం చేశారన్నారు. పదవి కాలం పూర్తయినా కూడా మీరంతా ప్రజల్లో మమేకమై గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని పరిష్కరిస్తానని తెలిపారు. మాజీ ఎంపిపి మార్క సుమలత రజనీకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి కక్కేర్ల రాధిక రాజుగౌడ్ మాట్లాడుతూ... ఐదేళ్ల పాటు మండల అభివద్ధికి తమకు అన్ని రకాలుగా సహకరించిన ప్రజలకు, అధికారులకు, ఇతర ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు హర్షం వరుణ్ గాంధీ మాజీ ఎంపీటీసీలు బొమ్మగాని భాగ్య-రవి, భయ్య రామ-రాజు, ఇందిరా - రాజిరెడ్డి, మందపల్లి మమతా -రవిందర్, కో ఆప్షన్ ఎండి అంకుష్, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, అలువాల రవి,రెవూరి జయపాల్ రెడ్డి, సందీప్, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ప్రత్యేక మండలాధికారి డి.రాజేందర్, పరకాల సీఐ క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కడియం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-వేలేరు

మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు వేలేరు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వేలేరు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన వేడుకలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పండ్లు పంపిణి చేసారు. అనంతరం పిచర కాంగ్రెస్ యువ నాయకులు ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో వేలేరు మండల కేంద్రం లో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి సంపత్, మాజీ ఎంపీపీ సమ్మిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు, మాజీ కుడా డైరెక్టర్ బిల్లా యాదగిరి, మాజీ సర్పంచులు విజయపురి మల్లికార్జున్, గోదల రాజిరెడ్డి, నాయకులు మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, జుర్రు సంపత్, కారం శ్రీనివాస్ రెడ్డి, జోడుముంతల సంపత్ , మండల సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

800 లీటర్ల గుడుంబా పానకం ధ్వంసం

నవతెలంగాణ-పరకాల

800 లీటర్ల గుడుంబా పానకంను ధ్వంసం చేసిన సంఘటన సోమవారం మండలంలోని అలియాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎక్సైజ్ సీఐ తాతాజీ కథనం ప్రకారం.. ఉపయోగం లేని డైరీ పాకలో గుడుంబా తయారు చేస్తున్న సమాచారం మేరకు తనిఖీ నిర్వహించారు. 800 లీటర్లు గుడుంబా తయారు కోసం చక్కెర పానకాన్ని నిల్వ ఉంచిన డ్రమ్ములను ధ్వంసం చేసి స్టవ్వు ,స్టీల్ బిందెను స్వాధీన పరచుకున్నారు. తయారీదారుల వివరాలు తెలియాల్సి ఉందని సీఐ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది సిద్దయ్య, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

10న ఎంపీ విజయోత్సవ సభ

ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ - శాయంపేట

భూపాలపల్లి పట్టణంలోనీ ఏ ఎస్ ఆర్ గార్డెన్‌లో ఈ నెల 10న ఉదయం 10 గంటలకు వరంగల్ ఎంపీ కడియం కావ్య విజయోత్సవ సభను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే మాటాడారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

ముగ్గురు నీటి మోటార్ల దొంగల అరెస్ట్

12 నీటి మోటర్లు స్వాధీనం : హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా/నయీంనగర్

వరంగల్ పోలిస్ కమిషనరేట్ పరిధిలో నీటి మోటార్ల చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను సిసిఎస్,కేయుసి పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. వారి నుండి పోలీసులు సుమారు మూడు లక్షల విలువ గల 12 నీటి మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మడికొండ ప్రాంతానికి చెందిన ముగ్గురు స్నేహితులు జల్సాలకు అలవాటు పడ్డారు. ఈజీ మనీ కోసం పంట పొలాల్లో వుండే నీటి మోటార్లను చోరీ చేసి వాటిని అమ్మగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేయాలనుకున్నారు. ఇందులో భాగంగానే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు 12 మోటార్లు చోరీ చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు సోమవారం ఉదయం కేయూ క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనం పై అనుమానస్పదంగా వస్తున్న నిందితులను అదుపులో తీసుకుని విచారించిగా నేరం ఒప్పుకున్నారు. దీంతో చోరీ చేసిన మోటార్లను పోలీసులు స్వధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో చొరవ చూపిన కేయూసీ ఇన్స్పెక్టర్ సంజీవ్, వారి సిబ్బంది, సిసిఎస్ ఇన్స్పెక్టర్ అబ్బయ్య, ఏఎస్ఐ శివ కుమార్, పిసిలు మధు, కిరణ్, రాములు, వెంకన్న, నజీర్, ఏఏఓ సల్మాన్ పాషా లను ఏసీపీ హన్మకొండ దేవేందర్ రెడ్డి అభినందించారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
మంగళవారం జులై 09, 2024
www.navatelangana.com

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

దళిత ఎస్సై ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిరసన చేపట్టి దేవేందర్ మాట్లాడుతూ.. చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసు శాఖలో కుల వివక్ష వేధింపులు ఉండటం వల్లే దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకుని మరణించాడని ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు. అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ 25 రోజుల కిందటనే తను ఎదుర్కొన్న వివక్ష, వేధింపులపై జిల్లా ఎస్పీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. పోలీసు ఉన్నతాధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే దళిత ఎస్సై ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. సీఐ జితేందర్ రెడ్డి తోపాటు కొందరు కానిస్టేబుళ్లు, వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. ఈ సంఘటన పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలన్నారు. పోలీసు శాఖలో జరుగుతున్న కుల వివక్ష వేధింపులపై ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోజురోజుకీ దళితుల పైన దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడంల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుపాక మల్లయ్య, దొడ్డే రవికుమార్, గుర్రం శ్రీనివాస్, రాజు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



'ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలి'

నవతెలంగాణ-చిట్యాల

వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామంలో మొక్కలు తప్పని సరిగా నాటాలని అడిషనల్ డిఆర్డిఓ వసుమతి సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా నియామకమైన వసుమతి మొదటిసారి మండల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జయశ్రీ ఎంపీవో రామకష్ణ, ఎపిఓ హలీం, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్ తదితరులు పాల్గొన్నారు.

హద్దులు కేటాయించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం కైలాపూర్ శివారులోని తమ భూములకు సర్వే చేయించి హద్దులు కేటాయించాలని చిట్యాల మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన దళిత రైతులు కోరారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. 40 సంవత్సరాల క్రితం కైలాపూర్ శివారులో 106 మంది రైతులకు ఒక్కొక్కరికి రెండు ఎకరాల చొప్పున మొత్తం 212 ఎకరాల భూమిని ప్రభుత్వం పంపిణీ చేసిందని పట్టాదారు పాసుబుక్కులు కూడా ఉన్నాయన్నారు. హద్దులు కేటాయించక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్పందించి భూములు కేటాయించేలా లిఖితపూర్వక ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. బాధిత రైతులు ఆరేపల్లి నరసింహారాములు, మొగిలి, నర్సయ్య మధునయ్య సాంబయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

నవతెలంగాణ-చిట్యాల

వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూపర్వైజర్ జయప్రద అన్నారు. సోమవారం మండలంలోని కైలాపూర్ శాంతినగర్ అంగన్వాడీ కేంద్రంలో హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్స్ కవిత, రజిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సూపర్వైజర్ హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిదండ్రులు వారి పిల్లల్ని తప్పనిసరిగా చేర్పించాలని అన్నారు. పౌష్టిక ఆహారంతో పాటు పిల్లలు వ్యక్తిగత శుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అపంతనం అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధానోపాధ్యాయులు దశరథం, అంగన్‌వాడీ టీచర్స్ ఆశ వర్కర్ రమ, ఆయా గౌతమి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని నాచారం గ్రామంలో ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో 12 సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా సేవలందించిన నాగరాజు, అమీరాబాద్‌లోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో 11 సంవత్సరాలుగా ఉపాధ్యాయుడుగా సేవలందించిన అలీలు బదిలీపై వెళ్తున్నారు. ఇరువురిని సోమవారం గ్రామస్తులు, విద్యార్థులు కలిసి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు,అంగన్ వాడి టీచర్లు లక్ష్మీ, విజయ, నాయకులు మావురపు వెంకన్న, తాటికొండ రాజయ్య, చేపూరి దేవరాజు, దొగ్గల సంపత్ ,కర్నూరి అశోక్ కుమ్మరి సది, కారోబార్ అజ్మీర్ పాషా, కోట శ్యాంసుందర్, సాయికిరణ్ పాల్గొన్నారు.



సమస్యల పరిస్కారం కోసమే... : తహసీల్దార్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయడానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 13 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. భూ సమస్యలపై 10 ,నూతన రేషన్ కార్డుల కోసం 3 వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ కాళేశ్వరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద సోమవారం మహదేవపూర్, కాళేశ్వరం ఎస్సైలు పవన్‌కుమార్, చక్రపాణి తనిఖీలు నిర్వహించారు. సరియైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జారినమ విధించారు. కాళేశ్వరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. కాళేశ్వరం వద్ద చెక్‌పోస్ట్, మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ తెలంగాణ మహారాష్ట్రకు సరిహద్దు కావడంతో అసాంఘిక శక్తులు ప్రవేశించకుండా తనిఖీలు చేపట్టారు. తెలంగాణ సరిహద్దు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

'కాంట్రాక్ట్ కార్మికులకు' వైద్య పరీక్షలు



నవతెలంగాణ-గణపురం

సింగరేణి ఓసి-త్రీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. సింగరేణి డైరెక్టర్ ఆదేశాల మేరకు, వివిధ గనులు వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది సహకారంతో ప్రతి కార్మికునికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి బిక్షమయ్య, మేనేజర్లు భానుప్రసాద్, శ్రీనివాస్, సంక్షేమ అధికారి సాయికష్ణ మరియు డాక్టర్ హరి ప్రసాద్ ఏరియా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జవాబుదారీగా ప్రజల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టర్ కా ర్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజా వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 68 దరఖాస్తులు ప్రజావాణికి వచ్చా యని తెలిపారు. రాష్ట్రస్థాయి నుండి జిల్లాకు సంబంధించి వచ్చిన ప్రజా వాణి దరఖాస్తులు అలాగే జిల్లాస్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్క రించి వెబ్ సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. దరఖాస్తులు పరిష్కా రానికి ప్రతి శాఖలో నోడల్ అధికారులను నియమించుకోవాలని ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నా మని, సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం నుండి ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరిం చబడిన అంశాలపై సమీక్ష నిర్వహిస్తామని అన్నారు. వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించబడినవి సమగ్ర నివేదికలతో హాజరు కావాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆవిష్కరణలకు ఆహ్వానం

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఔత్సాహికులు తమ ఆవిష్కర ణల వివరాలు ఆగస్టు 3వ తేదీ వరకు పంపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి



కార్యాలయంలో ఇంటింటా ఇన్నో వేషన్ 2024 పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంద ర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నాయని అన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు , సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు, తదితరవి అంగీకరించబడతాయని పేర్కొన్నారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు, 2 నిమిషాల నిడివి గల వీడియో, ఆవిష్కరణ 4 ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను 9100678543కు వాట్సాప్ చేయాలని తెలిపారు. దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్ట్ 3 అన్నారు. అదనపు కలెక్టర్ వెంకటే శ్వర్లు, డిపిఆర్ఓ శ్రీనివాస్, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఆర్డిఓ నరేష్, డీపీ ఓ నారాయణరావు, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవనాధికారి సంజీవరావు, సీపీఓ శామ్యూల్, సంక్షేమ అధికారి అవంతి, పిఆర్ ఈఈ దిలీప్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా నిరంతరాయంగా కురు స్తున్న వర్షాల వల్ల నీటి ప్రవాహంతో పొంగిపొర్లే అవకాశం ఉందని, ప్రజ లు పొంగిపొర్లుతున్న వాగులు దాటకుండా నియంత్రణ పాటించాలని అన్నారు. ఏదైనా సహాయతకు సంబంధిత ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

కొండంపల్లి గ్రామస్తులకు న్యాయం చేస్తాం

నవతెలంగాణ-గణపురం

సింగరేణి ఓసిత్రీలో భూములు కోల్పోయి. ఇండ్లు. కోల్పోతున్న కొండపల్లి గ్రామస్తులకు న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు సోమవారం కొండపల్లి గ్రామంలో నిర్మించుకున్న ఇండ్ల వివరాలు గ్రామస్తుల స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు తగు న్యాయం చేస్తామన్నారు. గ్రామస్తులకు పునరావాస ప్యాకేజీ అందించి గ్రా మాన్ని తరలిస్తామన్నారు. ఈ పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు గ్రామస్తులకు ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామన్నారు. అనంతరం వారి స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మోతిలాల్, ఇన్‌చార్జి తాసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో భాస్కర్ పాల్గొన్నారు.

బొగ్గు బ్లాక్‌లను సింగరేణి సంస్థకే కేటాయించాలి

ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణ నిలిపివేసి సింగరేణి సంస్థకే కేటాయించాలని ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు సీతారామయ్య, కొరివి రాజకుమార్ కోరారు. సోమవారం సింగరేణి యూనియన్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రాంతంలో ఉన్న బొగ్గు గనులను అలాగే ఇప్పటికే వేలంలో పెట్టిన కోయాగుడెం, సత్తుపల్లి -3 , శ్రావణ పల్లి-3 కల్యాణి ఖని బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలని, సత్తుపల్లి బ్లాక్ కి ప్రైవేటు వ్యక్తులకు ఇస్తే ఒబి పోయడానికి వారికి స్థలం లేదని, ఇల్లందు లోని కోల్ బ్లాక్ షెడ్యూల్



ఏరియాలో ఉందని అన్నారు. దానిని ప్రవేటు వారికి కేటాయించడం చట్ట విరుద్ధం అన్నారు. మిగిలిన వాటికి అనేక సార్లు వేలంలో పెట్టిన ఎవరు ఆసక్తి చూపలేదని, వాటిని నామినేషన్ పద్ధతి ద్వారా సింగరేణికే కేటాయించాలని కోరారు. అలాగే వికెసెవెన్, ఆర్కే పిఓసి, ఇల్లందు 21 ఇంక్లైన్‌కి పర్యావరణ అనుమతులు రాక ఉత్పత్తి తగ్గుతుందని వాటికి కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి వర్యులు బొగ్గు గనులశాఖ మంత్రిగా నియమితులైన వెంటనే ఒడ్డిశా లోని నైని ప్రాజెక్ట్ కి పర్యావరణ అనుమతులు మంజూరు చేయటం లో కృషి చేసినందుకు యూనియన్ నాయకలు కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్ కార్మికుల పెన్షన్ రివిజన్ , కాంట్రాక్ట్ కార్మికుల హై పవర్ వేతనాలు అమలు వంటి వాటి పై దాదాపు గంట సేపు చర్చించారు. వీటికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించి తాను సింగరేణి కి అండగా ఉంటానని హామీ ఇచ్చారన్నారు. ఇతర రాష్ట్రాలలో సింగరేణి విస్తరణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్‌టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, ఐఎన్‌టియు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, బిఎంఎస్ నాయకులు పులి రాజిరెడ్డి, రమాకాంత్, రిటైర్డ్ పెన్షన్ సంఘం నాయకులు జెవి దత్తాత్రేయ, కెఆర్‌సి రెడ్డి, ఐఎన్‌టియుసి సెంట్రల్ క్యాంపెనింగ్ ఇన్‌చార్జి వికాస్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి అవార్డు రావడం గర్వకారణం

పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కు జాతీయస్థాయిలో అవార్డు రావడం గర్వించదగ్గ విషయమని సంఘ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో సంఘం మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. అనంతరం బ్యాంకింగ్ సేవా రంగంలో రైతులకు మెరుగైన సేవలు అందించినందుకు పిఎసిఎస్‌కు జాతీయ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎక్సలెన్స్ అవార్డు రావడం పట్ల సంఘ చైర్మన్‌ను, పాలకవర్గ సభ్యులను మాజీ చైర్మన్ ఎలమంద్ర రామన్ రావు,



కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలికోట వరప్రసాద్ సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

రైతుల అభివృద్ధికి కృషి

రైతుల సర్వతోముఖాభివృద్ధికి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నిరంతరం కృషి చేస్తుందని సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘానికి ఐదు గుంటల స్థలంతోపాటు సంఘ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించిన నేపథ్యంలో మాజీ ఎంపీపీ బన్సోడా రాణిబాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ, మాజీ ఎంపీటీసీ సభ్యులను సన్మానించారు.

ఆయనవెంట మాజీ ఎంపీపీ రాణి బాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ, మాజీ ఎంపీటీసీలు మంచినీళ్ల దుర్గయ్య, రేవెల్లి మమత, చల్ల రమాదేవి, ఆకుతోట సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, సంఘ మాజీ చైర్మన్ ఎనమంద్ర వామన్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలికోట వరప్రసాద్, కోట సమ్మయ్య, కటకం అశోక్, పాలకవర్గ సభ్యులు చీర్ల తిరుపతిరెడ్డి, మేసినేని కష్టారావు, చీర్ల శ్రీనివాస్, పంతంగి సుమన్, రైతులు తదితరులు ఉన్నారు.

విద్యుద్ఘాతంతో ఏడు పాడి గేదెలు మృత్యువాత

నవతెలంగాణ-మహదేవపూర్

విద్యుద్ఘాతంతో ఏడు గేదెలు మృత్యువాత పడిన ఘటన మండలంలోని బెగ్లూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో ఎల్అండ్‌టి రోడ్డుకు సమీపంలో మేత మేస్తుండగా గాలికి విద్యుత్ వైరు తెగి కిందపడింది. సంబంధిత అధికారులు విద్యుత్ తీగలను గమనించకుండా వదలేయడంతో జక్కం భూమయ్యకు చెందిన గేదే, గాయ శ్రీనుకు చెందిన



ఒక గేదె, ఎల్కుచి మహేష్ ఒక గేదె, కారు మల్లయ్య చల్ల రాజీరెడ్డికి చెందిన గేదెలతో పాటు మరో రెండు గేదెలు ఇతరులకు చెందినవి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృత్యువాతపడ్డాయి. చనిపోయిన గేదెల విలువ సుమారు రూ.3లక్షల50వేల వరకు ఉంటుందని, పాడి సంపదే ఆదారంగా చేసుకుని జీవనం కొనసాగిస్తున్న తమను ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

ఘనంగా వైయస్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రం లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కటకం అశోక్ గారి ఆధ్వర్యంలో సోమవారం దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, పీఏసీఎస్ చైర్మన్ సల్ల తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ బి రాణిబాయి,మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ, మాజీ ఎంపీటీసీ సుధాకర్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నయీమొద్దీన్, సీనియర్ నాయకులు వామన్ రావు, వరప్రసాద్,కోట సమ్మయ్య శ్రీనివాస్ రెడ్డి, గుడాల శ్రీనివాస్, బుర్రి శివరాజ్, అయిత తిరుపతి రెడ్డి, ఏజాస్, బి.రామారావు, కాల్వ గంగయ్య ,రహిమాన్,చెన్నూరి వెంకటయ్య, సల్లూరి సధి,రాఫ్, రమేష్, నల్లభుగా ధర్మయ్య, గోగుల రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



సత్వర న్యాయం అందేలా పనిచేయాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజలకు సత్వర న్యాయం అందేలా పోలిసు అధికారులు, సిబ్బంది పనితీరు ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 19 పిటిషన్లు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఎస్పి ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించేలాచూడాలని సూచించారు. ప్రజా దివాస్ ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో రిపోర్ట్ అందించాలని పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.

జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ

జిల్లా విద్యాద్యాశాఖ అధికారి రాజేందర్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్-భూపాలపల్లి జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు 50శాతం ఫీజు రాయితీని కల్పిస్తూ సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ కు చెందిన వర్కింగ్ జర్నలిస్టులు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రం అందజేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యా శాఖ అధికారి రాయితీ కాపిని జర్నలిస్ట్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు జిల్లాలోని జర్నలిస్ట్ కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్‌లు ఎడ్ల.సంతోష్,పావుశెట్టి శ్రీనివాస్,బెల్లం తిరుపతి,తడుక సుధాకర్ ఉన్నారు.

'జీఓ- 8185 అమలు చేయాలి'

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జీఓ-81, 85 అమలు చేయాలని 61 సంవత్సరాల వీఆర్‌ఏ వారసుల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) చైర్మన్ చేన్నపురి హరీష్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో మొత్తం వీఆర్ఏలు 20555 మంది 8185 జీవో ప్రకారంగా 16758 మందిని రెగ్యులర్ చేసి ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు. మిగిలిన 61 సంవత్సరాలు దాటిన 3797 వీఆర్‌ఏ వారసులు కూడా ఉద్యోగాలు ఇవ్వాలని గత ప్రభుత్వం 81 85 జీవో జారీ చేసిందని గుర్తు చేశారు. సర్క్యులర్ జారీ అయి సంవత్సరం కాలం గడుస్తున్నా వీఆర్‌ఏ వారసుల ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి ఉద్యోగాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ గంధం సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూతం రాజు, కోశాధికారి చెన్నూరు కరుణాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మేనక లావణ్య, నరసింహులు, మధు, సాయి, వరుణ్ వెంకటేశ్వర్లు, బి కిరణ్, తదితరులు పాల్గొన్నారు



మహదేవపూర్ మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా నర్సింగరావు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల పరిషత్తు ప్రత్యేక అధికారిగా నర్సింగరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే. వెంకటేశ్వర్లు ఆయనకు శాలువా కప్పి ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు శ్రీధర్ బాబు సీనియర్ అసిస్టెంట్ అరుణ్ యాదవ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఈ పంచాయతీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో ఎస్సై మచ్చ సాంబమూర్తి సోమవారం వాహనాలు తనిఖీ చేశారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేశారు వాహనదారులు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. బండి కాగితాలు లేకుంటే సీజ్ చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.





కమిటీల పేరుతో కాలయాపన తగదు

తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణ-జనగామ

రైతు భరోసా, రైతు రుణమాఫీ అమలు, ధరణి సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం రైతాంగ సమస్యలను పట్టించుకోవడంలో కాలయాపన చేయడం కోసమే కమిటీలు ఏర్పాటు చేయడం తగదని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ విమర్శించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాకు అందజేశారు. ఈ సందర్భంగా భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా కేసీఆర్ అధికారంలో ఉన్న కాలంలో ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చి రైతుల జీవితాలను చిద్రం చేశారన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయక పోవడం వల్లే కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపినట్టు గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, ధరణి సమస్యలు పరిష్కరిస్తామని, రైతు భరోసా ఎకరాకు రూ.15వేల ఇస్తామని చెప్పి కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. జిల్లాలో నెల రోజుల నుండి సుమారు 20 మంది రైతులు భూ సమస్యలు పరిష్కారం కాక, పెట్టుబడికి డబ్బులు లేక, బ్యాంకర్లు రుణాలు ఇవ్వక ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం రైతు పంటలకు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధరల చట్టం, పెట్టుబడికి అదనంగా 50 శాతం కలిపి చట్టం చేస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చి తుంగలో తొక్కిందన్నారు. విద్యుత్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. కిసాన్ సమ్మాన్‌నిధి రూ.15 వేలకు పెంచాలని, దేశవ్యాప్తంగా రైతు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పాల రైతుల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, పట్టు విక్రయ కేంద్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలన్నారు. జనగామ జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని వ్యవసాయ సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సొసైటీలలో అక్రమాలు జరుగుతున్నప్పటికీ సొసైటీ జిల్లా అధికారి అంటిముట్టనట్టు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యలన్నిటిని పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మంగ బీరయ్య, పట్టణ అధ్యక్షులు ఉర్సుల కుమార్, రైతు సంఘం సీనియర్ నాయకులు రామచక్క, నాయకులు కోయిలకారు గడ్డం శివ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తీగారం నుంచి హనుమాన్ తండాకు వెళ్ళే రోడ్డు సరిగా లేదని పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ అన్నారు. సోమవారం మండలంలోని తీగారం గ్రామంలో అనుబంధ గ్రామమైన హనుమాన్ తండా రోడ్డు పరిశీలిం,ఇ ఆచప మాట్లాడారు. రోడ్డు సరిగా లేక ప్రమాదాలు జరుగుతున్నాయని, స్థానిక ఎమ్మెల్యే స్పందించి రోడ్డును బాగు చేయించాలని కోరారు. లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే ప్రజలను సమీకరించి ఎమ్మెల్యే ఆఫీసును ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.



పిల్లర్లకే పరిమితమైన 'డబుల్' ఇండ్లు

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ

నవతెలంగాణ-పాలకుర్తి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ అలసత్వంతో గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేయకుండా పిల్లర్లకే పరిమితం చేశారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం మండలంలోని వల్మిడి, శిరీషన్నగూడెం గ్రామాలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవ రావుతో కలిసి ఆయా గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరటి చంద్రయ్య, గాయాల రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పిల్లర్లకే పరిమితమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు పంపిణీ చేసేందుకు ఎమ్మెల్యే కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. గ్రామాల్లోని సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలువేరు కష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, సేవాదళ్ రాష్ట్ర ఆర్గనైజర్ గుగ్గిళ్ళ ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోన మహేందర్ రెడ్డి, ఓబీసీ సెల్ నాయకులు పులి గణేష్, మండల నాయకులు భూమ రంగయ్య, మండల యువజన నాయకులు బత్తిని అశోక్, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మీసేవ తరహాలో గుర్తింపు ఇవ్వాలి

సిఎస్సి నిర్వాహకులు

నవతెలంగాణ-పాలకుర్తి

జిల్లాలోని మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న సిఎస్సి కేంద్రాలకు మీసేవ తరహాలో గుర్తింపు ఇవ్వాలని సిఎస్సి నిర్వాహకులు సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తో పాటు అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



లకు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం పాలకుర్తి సిఎస్సి నిర్వాహకుడు రాపోలు లక్ష్మణ్ మాట్లాడారు. సిఎస్సి కేంద్రాల ద్వారా మండలాల ప్రజలకు సేవలు అదిస్తున్నామని తెలిపారు. మీసేవ తరహాలో పౌర సేవలను కేటాయించాలని వారు కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
4
మంగళవారం జులై 09, 2024
www.navatelangana.com

పెన్షన్ కోసం వికలాంగుడి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-జనగామ

పూర్తిస్థాయిలో కాళ్లు పోయినా తమకు పెన్షన్ రావడం లేదని నిరసిస్తూ పెట్రోల్ బాటిల్ తో వికలాంగుడు ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. జిల్లాలోని బచ్చన్నపేట మండలం ఆలింపూర్ గ్రామానికి చెందిన పాకాల రమేష్‌కు కాళ్లు పోయి 85 శాతం వికలాంగుడు సదరం సర్టిఫికెట్ తీసుకున్నాడు. గత మూడేళ్లుగా తమకు పెన్షన్ రావడం లేదని కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నానని విసుకు చెంది పెట్రోల్ బాటిల్ తీసుకొని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చాడు. పెట్రోల్ బాటిల్ బయటకు తీసి పైన పోసుకునే క్రమంలో కలెక్టరేట్ సిబ్బంది గమనించి పెట్రోలు బాటిల్‌ను లాగేశారు. విషయం గమనించిన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సదరు వికలాంగుడితో మాట్లాడారు. తాను మూడు సంవత్సరాలుగా పెన్షన్ కోసం కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని వికలాంగుడు ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఏదో ఒకటి తేల్చి చెప్పాలని అంతవరకు ఇకనుండి పోయేది లేదని ప్రజావాణి నిర్వహిస్తున్న సమావేశపహాల్లోనే భీష్మించుకు కూర్చున్నాడు. తమకు సంబంధించిన వివరాలు సంబంధిత అధికారుల వద్ద ఉన్నాయని ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేయగానే మొదటి వరుసలోత్తమ ఒక పెన్షన్ వస్తుందని కలెక్టర్ నచ్చజెప్పి వికలాంగుడిని అక్కడి నుండి పంపించారు.

రాజకీయ ప్రయాణంలో కార్యకర్త పాత్ర కీలకం

కడియం 73వ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్



తన రాజకీయ ప్రయాణంలో కార్యకర్త పాత్ర కీలకమని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం కడియం శ్రీహరి 73వ జన్మదిన వేడుకలు చిల్పూర్, స్టేషన్ ఘనపూర్ మండలం లోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరిగింది. నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే ప్రత్యేక కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీ కడియం కావ్యతో కలిసి ఎమ్మెల్యే కడియం పాల్గొని మాట్లాడారు. ప్రజలందరి సహకారంతో ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గా నన్ను, తన కూతురు డాక్టర్ కడియం కావ్యను ఎంపీగా విజయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. చివరి శ్వాస వరకు నియోజక ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. సీఎం సహకారంతో నియోజకవర్గానికి ఎక్కువ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ నాన్న పేరు నిలబెట్టే విధంగా అందరి మన్ననలతో పాలన అందిస్తానని అన్నారు. ప్రజల ఆశీర్వాదం, సహకారం అందించాలని కోరారు. చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, బూర్ల శంకర్, చిల్పూర్ గుట్ట దేవస్థాన మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మామిడాల లింగారెడ్డి, పురుమాని రజాక్, రాజేష్ నాయక్, బొమ్మిశెట్టి బాలరాజు, మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు గన్ను నర్సింహులు, బెల్లపు వెంకట స్వామి, చిన్నపెండ్యాల గ్రామశాఖ అధ్యక్షులు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ మండలంలో

జఫర్‌గడ్ : స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జఫర్గడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులందరికీ కంపాక్స్ బాక్సులు పంపిణీ చేశారు మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మార్కెట్ మాజీ చైర్మన్లు అన్నబోయిన అన్నం బ్రహ్మా, గుజారి రాజు, మాజీ ఎంపీపీలు కట్ట మనోజ్, ఆర్ సుదర్శన్, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, నాయకులు రాజేష్ నాయక్, మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కీర్తిని పెంచాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

నూతన ఆవిష్కరణలతో జిల్లా కీర్తిని ఇనుమడింపజేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ కోరారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో కలిసి ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై రూపొందించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రదర్శింపజేసే నూతన ఆవిష్కరణల కోసం తపిస్తూ ప్రతి ఒక్కరూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలతో తమ ప్రతిభకు పదును పెట్టే అవకాశం ఉందని తెలిపారు. విద్యతో నిమిత్తం లేకుండా ఆలోచనలే ప్రాతిపదికగా పెట్టుబడి పెడుతూ మరిన్ని ఆవిష్కరణ లను చేపట్టేందుకు ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని అన్నారు. ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని అన్నారు. గ్రామీణుల ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలతోపాటు తదితర ఆవిష్కరణలను ప్రదర్శిస్తారని తెలిపారు. ఆసక్తి గల వారు ఆవిష్కరణ పేరు, ప్రదర్శనకు గల 2 నిమిషాల వీడియో, ఆవిష్కరణలకు సంబంధించిన 4 ఫోటోలు, 100 పదాలతో రాసి తెలంగాణ ఇన్నోవేషన్ సెల్‌కు పంపాలని సూచించారు. అదనపు కలెక్టర్‌లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డిఆర్డిఏ పి.డి. మొగులప్ప, డీఈఓ రాము , ఈడీఎం దుర్గారావు, డిపిఆర్ఓ శ్రీనివాసరావు, ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా రిప్రెసెంటివ్ లు తదితరులు పాల్గొన్నారు.

రూ.1300 కోట్లు మంజూరు చేయాలి

సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివద్ధి చేసేందుకు రూ.1300 కోట్ల నిధులను మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి కోరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి పుష్ప గుచ్చాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళిక ప్రతులను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లోని పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్లు గత పాలకుల నిర్లక్ష్యంతో పూర్తి కాలేదని తెలిపారు. ప్యాకేజీ 6లో చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ల ను పూర్తి చేసేందుకు 873 కోట్లు కేటాయించాలని తెలిపారు. రిజర్వాయర్ల నిర్మాణాలు పూర్తి కావడం వల్ల పాలకుర్తి నియోజకవర్గం లోని రైతులందరికీ ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. రిజర్వాయర్ల పేరుతో గత పాలకులు రెండు పర్యాయాలు ప్రజలను మోసం చేశారని తెలిపారు. జె చొక్కా రావు దేవాదుల వరద కాలువ స్టేషన్‌ఘన్‌పూర్ నుండి చెన్నూరు రిజర్వాయర్ వరకు, వరంగల్ నుండి కొడకండ్ల రిజర్వాయర్‌కు వచ్చే ప్రధాన కాలువ మరమ్మతులకు రూ.200 కోట్లు కేటాయించాలని సీఎంను కోరామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పాలకుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారిందని తెలిపారు. పాలకుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గంలోని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రం లో ఆర్డిఓ, డీఎస్పీ కార్యాలయాలతో పాటు కోర్టు ఉన్నప్పటికీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు కోసం గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. తొర్రూరులో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మంజూరు చేసేందుకు సీఎంను కోరామని తెలిపారు. వీటితో పాటు పాలకుర్తి నియోజకవర్గంలో పెండింగ్ సమస్యల ను త్వరితగతిన పూర్తి చేసేందుకు రూ.1300 కోట్లను మంజూరు చేయాలని సీఎంను కోరామన్నారు. నియోజకవర్గం అభివద్ధి కోసం ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.



'అరవింద'లో క్లాసులు ప్రారంభం

నవతెలంగాణ-జనగామ

పట్టణంలోని అరవింద స్కూల్‌లో డిజిటల్ క్లాసులు ప్రారంభించారు. ఈ సమావేశానికి అధ్యక్షునిగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి వహించగా ముఖ్య అతిథులుగా వన్ లర్న్ రీజియన్ మేనేజర్ రత్నజ్యోతి, సీనియర్ పాత్రికేయులు శేషాద్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంగ్ల భోధనకు తోడు డిజిటల్ తరగతులతో విద్యార్థుల్లో నైపుణ్యం మరింత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

నవతెలంగాణ-బచ్చన్నపేట

విద్యుత్ షాక్‌కు గురైన పాడి పశువును కాపాడపోయి యువకుడు మృథి చెందిన సంఘటన బచ్చన్నపేట మండల నారాయణపురం గ్రామంలో చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగాం జిల్లా నారాయణపురం గ్రామానికి చెందిన జంగిటి స్వామి(30) గ్రామంలోని పోతులోని కుంట భూమిలో పాడిపశువులను మేపుతున్నాడు. విద్యుత్ స్తంబం వద్ద ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురికాగా వాటిని కాపాడబోయిన స్వామి విద్యుత్‌సాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటన స్థలానికి ఎస్ఐ సతీష్ చేరుకుని వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

మాజీ ఎంపీటీసీకి సన్మానం

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం ఆలింపూర్ గ్రామంలో ఎంపీటీసీగా పదవీ విరమణ పొందిన మొహమ్మద్ మసూద్‌కు గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు సోమవారం సన్మానించారు. అలాగే మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డిని కూడా గ్రామస్తులు సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల కర్ణాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పారుపల్లి నరసింహులు, బీజేపీ యూత్ అధ్యక్షులు గంగారబోన నరసింహులు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఇక్బాల్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పారుపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



ప్రభుత్వ కార్యాలయాలలో శానిటేషన్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో గ్రీవెన్స్ దరఖాస్తులతో పాటు సీఎం గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారం, ప్రభుత్వ కార్యాలయాలలో శానిటేషన్, ధరణి, రిజిస్ట్రేషన్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రికార్డులను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. రిజిస్ట్రేషన్లు ఏరోజుకారోజు జరగాలని, జాప్యం తగదని నోడల్ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఓబిసి, కుల ధ్రువీకరణ పత్రాలను సకాలంలో జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్ ఎక్కువగా బచ్చన్నపేట, జనగామ, లింగాల ఘనపూర్, రఘునాథపల్లి, పాలకుర్తి, తదితర మండలాలవి ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ప్రజావాణి విజ్ఞప్తులను కూడా ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో వినియోగిస్తున్న సామాగ్రి వివరాలు నివేదిక రూపంలో సత్వరమే అందించాలన్నారు. అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డిఆర్ డిఓ మొగులప్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

ప్రజావాణి దరఖాస్తులకు అధికారులు సకాలంలో స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సం7దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, జెడ్పి సీఈవో అనిల్ కుమార్, డిఆర్డిఏ పిడి మొగులప్ప, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు బ్రిడ్జి సాధన సమితి వినతి

జనగామ మండలం చీటాకోడూర్ వాగుపై బ్రిడ్జ్ సాధన సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌కు పలువురు ప్రతినిధులు సోమవారం వినతిపత్రం అందజేశారు. పూర్వకాలం నుండి ఎంతో పేరు ప్రఖ్యాతలు, చరిత్ర ఉన్న చీటాకోడూర్ వాగుపై 1983-84లో లో-లెవల్ బ్రిడ్జి నిర్మించారని, మూడు దశాబ్దాలకు పైగా సేవలందించిన బ్రిడ్జి రెండు, మూడు సంవత్సరాల క్రితం కురిసిన వర్షాలకు పూర్తిగా ధ్వంసం అయిందని అన్నారు. ఈ వాగు పై నిత్యం రాకపోకలు సాగించే చీటాకోడూర్, చౌడారం, మరిగడి, రామచంద్రపురం, లక్ష్మీ తండా, మాదారం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు, యువకులు బ్రిడ్జి సాధన సమితిగా ఏర్పడి అధికారులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ స్పందించి బ్రిడ్జి మంజూరయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చినట్టు చెప్పారు. బ్రిడ్జి సాధన సమితి కన్వీనర్ యాసారపు కర్ణాకర్, రావుల రాజేష్ గౌడ్, మౌనిక యాదవ్, ప్రవీణ్, చిక్కుడు వెంకటేష్, సంపత్, గఫూర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా ఘనంగా వైఎస్ జయంతి

పేదల స్ఫూర్తి ప్రదాత వైయస్సార్

నవతెలంగాణ-పాలకుర్తి

పేదల స్ఫూర్తి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావుతో కలిసి సత్యనారాయణ వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వైయస్సార్ స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని తెలిపారు. వైయస్సార్ స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చిలువేరు కృష్ణమూర్తి, రాష్ట్ర సేవాదళ్ ఆర్గనైజర్ గుగ్గిల ఆదినారాయణ, మండల యూత్ అధ్యక్షులు మదాసు హరీష్,నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి,ఓబీసీ సెల్ నాయకులు పులి గణేష్, మండల మహిళా అధ్యక్షురాలు బండిపెల్లి మణెమ్మ,బూమ రంగయ్య, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

లింగాలఘనపురం : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరీ జన్మదిన వేడుకలో మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ,బ పొరెడ్డి మల్లారెడ్డి, పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేందర్ ,మధు ,ఉపేందర్, దిలీప్ రెడ్డి, బాబు, రమేష్, అశోక్, రాజు ఆంజనేయులు, భిక్షపతి, అనిల్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా సోమవారం నియోజక వర్గ కేంద్రంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో అభ్యుదయ యువజన సంఘం నియోజక వర్గ కన్వీనర్ పోశాల క్రిష్ణ, బూర్ల రాజు, గుర్రం శ్రీనాథ్, అశోక్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజన ప్లేట్ల పంపిణీ

జనగామ కలెక్టరేట్ : మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జనగామ పట్టణంలోని 12వ వార్డు వీవర్స్ కాలనీలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆ వార్డు అధ్యక్షుడు వంగ యుగంధర్ ఆధ్వర్యంలో భోజన ప్లేట్లు పంపిణీ చేశారు. వార్డు కార్యదర్శి బొంతపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి కాముని సమ్మయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ శ్రీనివాస్, బొంతపల్లి నాగరాజు, దోర్నాల యాదగిరి, మాచర్ల శ్రీనివాస్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్‌లో..

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక గిర్నిగడ్డ లేబర్ అడ్డ వద్ద ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, డిప్యూటీ ఫ్లోర్ గదెపాక రామచంద్రం, పార్టీ



మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్, ఎండి మసూద్, టౌన్ ఉపాధ్యక్షుడు కవ్వం రాజిరెడ్డి గంధమల కృష్ణయ్య లక్కర్స్ వెంకటేశ్వర్లు, మండల యూత్ నాయకులు కంటెం కరుణాకర్, అఖిల్ మాల అభి వర్మ మోహన్ గౌడ్, పాల్గొన్నారు.

'ఎస్సై కుటుంబానికి న్యాయం చేయాలి'

నవతెలంగాణ- ఇనుగుర్తి

ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని కోరారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం, సమగ్ర బహుజన దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఇటీవల మరణించిన ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న, గౌడ సంఘం నాయకులు గండు నాగన్న పాల్గొని మాట్లాడుతూ... దళితుడు శ్రీనివాస్ అశ్వరావుపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తూ సీఐ జితేందర్ రెడ్డి, కొంతమంది కానిస్టేబుల్స్ ఒత్తిడి భరించలేక వారం రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. అతనిమృతికి కారణమైన వారిని అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. దళిత ఉద్యోగస్తులపై ఉన్నతాధికారుల ఆగడాలు ఇకనుంచి మానుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గోపన్ దాస్ కష్ణ , నాగేల్లి వెంకన్న, మహంకాళి యాకయ్య,పప్పుల యాకన్న, లింగాల శ్రీనివాస్, బేతమల్ల మనోజ్, బేతమల్ల సురేష్, అమీర్, చాగంటి జంపయ్య, బోయిని వెంకన్న, ప్రవీణ్, జెన్నయ్య, పాషా, మద్దెల ప్రశాంత్ మరియు దళిత సంఘాలు సామజిక ఉద్యమ కారులు పాల్గొనడం జరిగింది

త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం : ఎమ్మెల్యే మురళినాయక్

నవతెలంగాణ-గూడూరు

త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ అన్నారు. మండలంలోని బొల్లపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం గూడూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. పార్టీ నిబంధనలకు కట్టుబడి ఉండకుంటే ఉపేక్షించమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఆగస్టు 15 లోపు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తున్నామన్నారు. ప్రజలకు మంచి చేస్తుంటే ఓర్వలేని బీఆర్ఎస్ నిరుద్యోగులను



రెచ్చగొట్టి ధర్నాలకు ప్రేరేపిస్తున్నదని ఆరోపించారు. విద్యార్థులు ధర్నాలకు పోయి భవిష్యత్తును ఆగం చేసుకోవద్దని సూచించారు. గూడూరు మండల అధ్యక్షులు చిట్టే వెంకన్న, జిల్లా నాయకురాలు జమ్ముల హేమలత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు మధు,సతీష్ రావు, నాగరాజు, నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

మండల కేంద్రంలోని గుండెంగ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్త కందిక పూలమ్మ అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఎమ్మెల్యే మురళినాయక్ పరామర్శించారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గూడూరు మండల పార్టీ అధ్యక్షులు చిట్టి వెంకన్న, నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అన్ని కాలనీలకు సీసీ రోడ్లు

మహబూబాబాద్ : మహబూబాబాద్ పట్టణంలోని అన్ని శివారు కాలనీలకు దశలవారీగా సీసీ రోడ్లు ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని 14వ వార్డులో మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, డీఈ ఉపేందర్, స్థానిక వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు, ఏఈ సురేష్, కౌన్సిలర్లు దండెబోయిన వెంకన్న బానోత్ హరిసింగ్ , తాళ్లపల్లి జగన్ పాల్గొన్నారు.



ఐకేపీ వీఓఏలు పాల్గొనాలి : సీఐటీయూ

నవతెలంగాణ-మహబూబాబాద్

మూడవసారి అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈనెల 10న జరిగే కార్మికుల డిమాండ్స్ డేలో ఐకెపి వివోఏలందరూ పాల్గొనాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో జగన్నాథం భవనంలో తెలంగాణ ఐకెపి వివోఎ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు నీలం కృష్ణవేణి అధ్యక్షతన జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెలిశాల సుధాకర్ పాల్గొని ప్రసంగించారు. మూడోసారి కేంద్రంలో అధికారానికి వచ్చిన బిజెపి గత పది సంవత్సరాలుగా అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేయడానికి పూనుకున్నదని విమర్శించారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలని, ఐకెపి వివోఏ లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనాలు 26 వేలు అమలు చేయాలని అన్నారు. సెర్ప్ తో సంబంధం లేని పనులను వివోఏలకు అప్పగించవద్దని, గ్రేడ్లతో సంబంధం లేకుండా విఓఏలకు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 10న మండల కేంద్రాల్లో జరిగే ప్రదర్శనలో వీఓఏలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింత మౌనిక, కోశాధికారి ఆకుల వసంత, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ హనుమంతు జిల్లా నాయకులు అనిత, మనోహర్, రాధిక, పద్మ, అరుణ, భారతి, లలిత, వీరలక్ష్మి, ఉపేందర్, శ్రీను, కష్ణకుమారి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి : సీఐటీయూ

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని టీచర్లకు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి స్నేహ బిందు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడారు. అంగన్వాడీలకు తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలు, హె ల్పర్లకు లక్ష రూపాయల సౌకర్యం కల్పించాలని కోరారు. విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు కావట్లేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఏడు నెలల పాలన గడుస్తున్న ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. అంగన్వాడీల పట్ల కక్షపూరితంగా పాత జీవోనీ తీసుకు వచ్చి తక్కువ డబ్బులు ఇచ్చి 65 సంవత్సరాలు దాటిన వారందరిని జులై 1 నుంచి ఇంటికి పంపాలని నిర్ణయించడం దుర్మార్గం అన్నారు. అంగన్వాడీలకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని,జీతములో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఆఫీస్ సిబ్బంది రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు తిరుపతమ్మ మంగ, ఎల్లమ్మ మంగమ్మ వీరమ్మ అలీమా తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు న్యాయం చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గార్ల

గ్యాస్, విద్యుత్ సబ్సిడీలకు గతంలో దరఖాస్తులు చేసుకుని అధికారుల నిర్లక్ష్యం వల్ల సబ్సిడీకి దూరమైన లబ్దిదారులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంలో 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ కి, 200 యూనిట్లు గృహజ్యోతి కింద ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చిందని, ప్రజల నుండి దరఖాస్తులు తీసుకున్నారని చెప్పారు. కాని ప్రయివేట్ కంప్యూటర్ ఆపరేటర్‌ల తప్పిదం వల్ల దాదాపు సగం మంది లబ్దిదారులు సబ్సిడీకి దూరమయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక కౌంటర్‌ల ద్వారా దరఖాస్తులు స్వీకరించి ఆన్ లైన్ చేయాలని అన్నారు. హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దార్ రవీందర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్య హరినాయక్, మండల నాయకులు వీపీ వెంకటేశ్వర్లు,సిహెచ్. ఎల్లయ్య, కె.రామకృష్ణ, అన్నం శ్రీనివాసరావు, యం అశోక్, వీరన్న, కొండయ్య, రాంబాబు, కోటయ్య కొండల్ రావు, ఫుల్ సింగ్, తదితరులు ఉన్నారు.

'బిల్లులు' విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహబూబాబాద్

పెండింగ్ మధ్యాహ్నం భోజన బిల్లులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహయ కార్యదర్శి దామెర కిరణ్ డిమాండ్ చేశారు సోమవారం మహ-బాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర పాఠశాలను సందర్శించారు. అనంతరం వారితో కలిసి భోజనం చేసారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ .. రాష్ట్రంలో 9 నెలల నుండి బిల్లులు విడుదల కాకపోవడంతో విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదు అన్నారు. జిల్లా కన్వీనర్ పట్టణ మధు మాట్లాడుతూ... మన ఊరు -మన బడి పథకం పనులు పూర్తి కాలేదన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్,గందసిరి జ్యోతి బసు,సింహాద్రి ,రాజేష్ పాల్గొన్నారు.

'పర్మినెంట్ ప్రిన్సిపాల్‌ను కేటాయించాలి'

నవతెలంగాణ -మరిపెడ

ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, గురుకులానికి తాత్కాలిక ఇన్చార్జి ప్రిన్సిపాల్‌కు బదులు పర్మనెంట్ ప్రిన్సిపాల్‌ను నియమించాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు కోరారు. సోమవారం మహబూబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్‌సిఓ రాజ్యలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. మరిపెడ మండల కేంద్రంలో ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లో రెండు నెలలుగా ప్రిన్సిపాల్ పోస్ట్ ఖాళీగా ఉందని, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సందీప్, ప్రణయ్‌కుమార్, వాసు, జానీ, సుదీర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి

సంక్షేమ పాలనకు బాటలు వేసిన వైఎస్ఆర్

నవతెలంగాణ-తొర్రూరు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహనేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పాలనకు బాటలు వేశారని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖరరెడ్డి పాలనలో రైతులకు ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, గ్రామీణ ప్రజలకు ఆరోగ్య భీమా, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉచిత అంబులెన్స్ సేవలు, మహిళలకు తక్కువ వడ్డీ రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, పేద విద్యార్థులకు అండగా ఉంటూ కళాశాలలకు ఫీజు రియంబర్స్‌మెంట్,ఆ రోగ్యశ్రీ, జలయజ్ఞం,చిన్న నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించినట్టు గుర్తు చేశారు. తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య,మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము, నర్కూటి గజానంద్, నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, గుండాల



నరసయ్య, అచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు సోమవారం మండల పరిధి కొత్తపేటలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వడ్లమూడి సురేష్, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, అధ్యక్షులు కారిపోతుల రామ్మూర్తి, బొమ్మకంటి రాంబాబు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవి పాల్గొన్నారు.

మండల కమిటీ ఆధ్వర్యంలో

కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, వడ్లమూడి సురేష్, తగిర సత్తి రెడ్డి, గుర్రం అన్నపూర్ణ, కేతమల్లు,



లింగయ్య, లింగయ్య, భూక్య ప్రవీణ్ నాయక్, పగడాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గార్ల : వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్



సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి సీనియర్ నాయకులు రావూరి వెంకట్రామయ్య, ఎడ్ల అప్పయ్య, జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, మాజీ ఎంపీపీ మాళోత్ వెంకట్ లాల్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల నాయకులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, షంషాద్ బేగం, నాయకులు సత్యనారాయణ రెడ్డి,డి. రాము, బి హతిరాంనాయక్, జె పద్మ ,బి రవి నాయక్, కె. కుమార్ గౌడ్, తదితరులు ఉన్నారు.



రౌడీ షీటర్ల పె నిఘా..: జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్

రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా ఉంటుందని ఎవరైనా అల్లర్లు ఘర్షణలు గొడవలు భూతగాదాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ హెచ్చరించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎవరైనా అల్లర్లు, గొడవలు, భూ తాగాదలు, అలజడులకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై అనుమానం వస్తే బైండోవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, టౌన్ సీఐ దేవేందర్, పాల్గొన్నారు .

అభివృద్ధి పనుల పరిశీలన

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో14వ వార్డు రెడ్యానాయక్ కాలనీలో జరుగుతున్న మిషన్ భగీరథ పైపులైనుకు సంబంధించిన ఇంటర్ కనెక్షన్ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి సందర్శించి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పాఠశాల సమస్యలుపరిష్కరించాలి'

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ పరిధి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలు వెంటనే పరిష్కరించాలని బహుజన సమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు ఈదునూరు ప్రసాద్, అమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాలోతు సురేష్, ఏఐఎస్ఎఫ్ ఎస్ నాయకులు అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక హై స్కూల్ పరిసరాలను పరిశీలించి వారు మాట్లాడారు. సుమారు 700 మంది విద్యార్థులు ఉంటే రెండు టాయిలెట్స్ మాత్రమే ఉన్నాయని అన్నారు. విద్యార్థులకు సన్న బియ్యం అందడం లేదని, పాఠశాలను పరిశుభ్రం చేయడానికి మున్సిపల్ సిబ్బంది పనిచేయడం లేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు గణేష్, తరుణ్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెమడ పరీక్షల శిబిరం

నవతెలంగాణ-గూడూరు

అయోధ్యపురం పీహెచ్‌సీ పరిధి గూడూరు, భూపతిపేట గ్రామం కారంపొడితండాలో సోమవారం వేరువేరుగా ప్రత్యేక క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా తెమడ పరీక్షల శిబిరం ఏర్పాటు చేశారు. గూడూరులో 25 మందికి పరీక్షలు, కారంపొడి తండాలో 49 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ముగ్గురు జ్వర



తీవ్రత ఉన్నవారి నుండి రక్త నమూనాలు సేకరించి పరీక్ష చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి యమున మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తి గత శుభ్రత పాటించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు పిహెచ్ఎన్ కోమల, హెచ్ఇఓ లోక్యా నాయక్, సూపర్వైజర్ గణేష్, హేమలత, అరుణమ్మ రఘు, హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు, నరేందర్ రెడ్డి, లాలూ, ఏఎన్ఎం స్రవంతి, భవాని, ఆశ సత్యవతి పాల్గొన్నారు

'నూతన కమిటీని నియమించాలి'

నవతెలంగాణ-తొర్రూర్

తొర్రూరు పట్టణంలోని గోశాలలో సరియైన వసతులు లేక గోవులు అనారోగ్యానికి గురవుతున్నాయవి గోశాల నిర్వాహకులు రాజీనామా చేసి నూతన కమిటీని నియమించాలని సాధు సంతులు సోమవారం తొర్రూరు పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుండి గెస్ట్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గోశాల వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుమ్మడవెళ్లి శ్రీనివాస్ మాటాడారు. తొర్రూరు గోశాల దుస్థితి పై అధికారులు స్పందించి నిర్వాకులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్వామి అరిహెూం, స్వామి అతిదేశ్వర పర్వత స్వామి,నాగనందగిరి స్వామి,వెంకటదత్తానంద స్వామి,దేవకీ మాతాజీ,పద్మ మాతాజీ, రాష్ట్రీయ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు మండల భూపాల్, రణధీర్, తదితరులు పాల్గొన్నారు.

'మత్స్య కార్మిక సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-మహబూబబాద్

మహబూబాబాద్ జిల్లాలో మత్స్య కార్మికుల సమస్యల పరిష్కరించి ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి పథకాలు సకాలంలో అందేలా కృషి చేయాలని మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ సహకార సంఘం లిమిటెడ్ మహబూబాబాద్ అధ్యక్షుడు పెద్ది సైదులు కోరారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణిని నూతన కమిటీ సభ్యులు కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపా ధ్యక్షులు పెద్ది రాజయ్య (రాజు) కార్యవర్గ సభ్యులు కసుపువిష్ణు, పెద్ది ఓం వంశీకృష్ణ, వాడపల్లి శ్రీనివాస్. పెద్ది తరుణ్, తెలంగాణ ముదిరాజ్ మహా సభ సంస్కృతి విభాగం జిల్లా కన్వీనర్ పిడుగు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు రొయ్యల నాగేశ్వరరావు, కందుకూరు రవి పాల్గొన్నారు.

'నేడు సీత్ల పండుగను జరుపుకోవాలి'

నవతెలంగాణ -మరిపెడ

నేడు గిరిజనుల ఆరాధ్య దైవం సీత్ల పండుగను నేడు అందరూ జరుపుకోవాలని జాతీయ బంజారా మిషన్ జిల్లా అధ్యక్షులు బానోతు రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం మరిపెడ మండల కేంద్రం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీత్ల పండుగను పెద్ద పూసల కార్తె మొదటి, రెండవ మంగళవారంలో జరుపుకుంటారని, కానీ అలా కాకుండా అందరూ నేడు మంగళవారం ఓకే రోజున జరుపుకుంట ప్రత్యేక గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. సేవాలాల్ జయంతి, సీత్ల భవాని పండుగలకు సెలవు దినం ప్రకటించి గిరిజనులను గొప్పతనాన్ని గుర్తించాలని కోరారు. లేదంటే వచ్చే ఎన్నిక లలో గిరిజనుల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.



ఆదమరిస్తే అంతే...?

ప్రమాదపు అంచున ప్రయాణాలు ?

నవతెలంగాణ -మరిపెడ

కూటి కోసం.. పొట్ట చేత పట్టుకొని ప్రయాణిస్తున్న కూలీలు ప్రమాదపు అంచున ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. సొంతూరును వదిలే పొరుగోరుకు ప్రయాణం పోతున్న దుస్థితి తెలంగాణలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి కనపడుతుంది. రోజువారీగా వివిధ ప్రాంతాలకు కూలీలుగా మహిళలు ఆటోలలో ప్రయాణిస్తున్నారు. వాస్తవానికి ఆటోలో కేవలం 12 మంది మాత్రమే ఎక్కాలి కానీ, ఆటో డ్రైవర్ అతి ఆశతో రైతుతో కుదుర్చుకున్న ఒప్పందంతో 30 మందికి తగ్గకుండా ఆటోలో సందు లేకుండా కూలీలను ఎక్కించుకొని ప్రమాదపు అంచున ప్రయాణాన్ని కొనసాగించడం పరిపాటిగా మారుతోంది. ఏమాత్రం ఏమరుపాటు ఉన్నా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలో 70,700 పైగా జనాభా ఉంది. ఇందులో సుమారు 23 వేలమంది కూలీలు ఉన్నట్లు సమాచారం. పాలకుల విధానాలతో నిత్యవసర సరుకులు ధరలు అడుగంటి పోతున్నాయి. ఉపాధి పనులు నామమాత్రంగా చేపడుతున్నారు. చేసిన పనులు నేటికీ డబ్బులు చెల్లిం చలేదని పిల్లల చదువులు రోజువారి జీవనం గడవక ఇబ్బంది పడుతున్నట్లు పలురు కూలీలు తెలిపారు. సొంతూరులో కూలికి వెళితే కూలీ డబ్బులు ఇవ్వ కుండా వాయిదాలు పెడుతున్న పరిస్థితి. గత్యంతరం లేని పరిస్థితుల్లో కూలీ పనులకు ఆటోలలో పొరుగురు ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఉన్నూరులో ఎక్కువ కూలి వచ్చిన వాయిదా పద్ధతిలో ఇస్తారు. దీంతో కూలీలు ఎక్కువ శాతం పొరుగు ప్రాంతాలకు కూలికి వెళ్లడానికి సిద్ధంగా ఉంటున్నారని పలువురు మహిళా కూలీలు పేర్కొంటున్నారు. గత నాలుగు నెలల నుండి ఖాళీగా ఉన్న కూలీలు వ్యవసాయ పనులు ప్రారంభం కాగానే పత్తి చేలల్లో కలుపు తీయడానికి అధిక సంఖ్యలో వస్తున్నారని, ఆటో డ్రైవర్లు ప్రమాదం అని తెలిసినా వారిని ఎక్కించుకోక తప్పడం లేదని పలువురు ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం.

అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజల ఇబ్బందులు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణంలో విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం వలన అప్రకటిత కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి ముందస్తు సమాచారం లేకుండా గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ముఖ్యంగా వ్యాపారులు, విద్యుత్ పై ఆధారపడి పనిచేసుకుంటున్న చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సోమవారం ఉదయం 3 గంటలు, మధ్యాహ్నం మూడు గంటలు విద్యుత్ కోత నిలిపివేశారు. ఎవరైనా ఫోన్ చేసి అడుగుతే ఏవో కుంటి సాకులు, కారణాలు చెబుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు కోతలు లేని విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ స్థానిక విద్యుత్ అధికారులు మాత్రం ఇష్టం వచ్చినట్లు కోతలు విధిస్తున్నారని, ఒక దశలో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని ప్రజలు వాపోతున్నారు. తరచూ విద్యుత్ సరఫరాలో వోల్టేజి, విద్యుత్ సరఫరా అప్ అండ్ డౌన్ కావడంతో తీవ్ర ఇబ్బందిగా ఎదురవుతుందని, ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఏవైనా రిపేరుసు ఉంటే ముందస్తు సమాచారం ఇవ్వాలని, విద్యుత్తు సరఫరా లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



'బోడ ఎల్లయ్య'కు అవార్డు

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ ఎల్లయ్యకు హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అవార్డు లభించింది. సోమవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య షీల్డ్ బహుకరించి సత్కరించారు అంతకుముంద గతంలో దళితరత్న అవార్డు ప్రధానం, ఇప్పుడు బోడ ఎల్లయ్యకు మాదిగఉద్యమ వీరుని అవార్డు బహుకరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నమిలి సాంబయ్య, మండల యూత్ అధ్యక్షులు చప్పట్ల రాము, గూడూరు టౌన్ అధ్యక్షులు బోడ రవివర్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లయ్య, యాకయ్య, రణదేవ్ తదితరులు పాల్గొన్నారు.

'అధికారులు నిర్లక్ష్యం వీడాలి'

నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలులో అధికారుల నిర్లక్ష్యం వీడి అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో గ్యాస్ సబ్సిడీ,ఉచిత విద్యుత్‌కు దరఖాస్తు చేసుకొని అధికారుల తప్పిదం వలన సబ్సిడీకి దూరం అయిన లబ్ధిదారులకు న్యాయం చేయాలని స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు సోమవారం అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతర ఎంపీఓ రజనికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె.వెంకన్న, రమేష్, వీరన్న, జనార్థన్, భీమ్లా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
వరంగల్-ములుగు
మంగళవారం జులై 09, 2024 www.navatelangana.com



నేడు మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

నవతెలంగాణ - ములుగు

సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి క్యాంటీన్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చే మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించనున్నమని క్యాంటీన్ లో కావాల్సిన వంట సామగ్రి, ఫర్నీచర్, రిఫ్రిజి రేటర్ తో పాటు ఇతర వస్తువులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు ఉచిత వైద్య పరీక్షలు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బుధరావుపేట గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థినులకు సోమవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ పెరుమాండ్ల సుధాకర్ తెలిపారు. ఆర్ బి ఎస్ ఏ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు వ్యక్తిగత వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థులను ఎంజీఎం సెంటర్‌కు వచ్చి తగిన చికిత్సలు తీసుకోవాల్సిందిగా సూచించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గుండా రవీందర్, మదుల, ఫార్మసిస్ట్ అన్నపూర్ణ, ఏఎన్ఎం దివ్య గారలతోపాటు విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే 120 మంది విద్యార్థులకు గణితశాస్త్రం బోధిస్తున్న అడ్డగూడూరి పద్మజ తన మాతృమూర్తి జ్ఞాపకార్థం ఏడు వేల రూపాయల విలువ కలిగిన టై, బెల్టులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత చేతులమీదుగా విద్యార్థులకు అందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు పద్మజ మేడంను అభినందించారు. గత సంవత్సరం తమ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు అదే స్ఫూర్తితో విద్యార్థులు అన్ని అంశాలలో ముందంజలో ఉండాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుమారస్వామి, సంతోష్ కుమార్, అన్నాదేవి, బుచ్చన్న కొమరయ్య, జ్యోతి, హము, ఫిజికల్ డైరెక్టర్ శంకరయ్య విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని నారక్కపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. నాటిన ప్రతి మొక్కను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రహీం, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రమౌళి, పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన కులాల ఐక్య వేదిక ఏర్పాటు

నవతెలంగాణ - పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండలో హితకారిణి సేవా సంఘం కార్యాలయంలో వెనుకబడిన కులాల ఐక్య వేదిక అధ్యక్షుడు గటిక మల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాల వారు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ఈ ఐక్య వేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఆర్గనైజింగ్ కమిటీని నియమించారు.కన్వీనర్ గా బోనాల సాంబయ్య, కోకన్వీనర్లు గా కుడికాల వెంకటేశ్వర్లు,దెంచనాల వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా గాదుడుల సంపత్, ఇద్దం దూడయ్య, పుట్ట స్వామి, శివరాత్రి వెంకటేశ్వర్లు,ఓరుగంటి దేవేందర్,ఆవుల సంపత్, గటిక స్వామి, నాగెల్లి వెంకటేశ్వర్లు, రాచకొండ అశోక్‌లు నియమితులైనట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఆర్‌డిఎఫ్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ - పర్వతగిరి

ఉమ్మడి వరంగల్ అథ్లెటిక్ పోటీలలో పాల్గొని స్టేట్ లెవెల్ కాంపిటీషన్ కి సెలెక్ట్ అయినా ఆర్.డి.ఎఫ్.రోళ్ళకల్ హైస్కూల్ కు చెందిన ముక్కెర హసిని ఆదివారం జరిగిన స్టేట్ లెవెల్ కాంపిటీషన్లో అండర్ 10 లో 100 మీటర్లలో పాల్గొని స్టేట్ 5 వ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భాషబోయిన రాములు ముక్కెర హసిని ని పూల బొకేతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్చార్జి జె.బాలరాజు మరియు పీ ఈ టి సురేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ - పర్వతగిరి

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పర్వతగిరి గ్రామానికి చెందిన అక్కల లక్ష్మి - ఏకాంతం కుమారుడు - కోడలు అక్కల సుజనావన్ - మానసల దంపతుల కూతురు " అక్కల లయన శ్రీ వర్మ " పుట్టినరోజు సందర్భంగా సోమవారం అక్కల సుజనావన్ - మానసల దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వద్దులకు 318వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అక్కల సుజనావన్ - మానసల , అక్కల లయన శ్రీ వర్మ , కన్నె మమత కన్నె దీక్షిత , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కష్ణ (హైకోర్ట్ అడ్వకేట్) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

యశోదమ్మ(అమ్మగారు) మృతి...

నవతెలంగాణ - పర్వతగిరి

ఎంతో మందికి విద్యాబుద్దులు నేర్పి, విశేష సేవలు అందించిన అమ్మగారు మోటుపల్లి యశోదమ్మ(101) అనారోగ్యంతో మతి చెందడంతో పర్వతగిరి ప్రజలకు తీరని లోటుగా మిగిలింది. పర్వతగిరితో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉచిత విద్యను అందించి ఆమె పర్వతగిరి సావిత్రిబాయి పూలేగా మారింది. కాగా యశోదమ్మ గత కొద్ది రోజులుగా హైదరాబాద్?లో చికిత్స పొందుతూ మతి చెందింది. సామాజికంగా, ఆర్థికంగా ఆమె అందించిన సేవలు మరువలేనివని, ఆమె మతి చెందడం పట్ల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కాగా ఆమెకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్?రావు ఆమె మతికి సంతాపం వ్యక్తం చేసి ఆమె చేసిన సేవలు మరువలేనివన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం కుందూరు మధుసూదన్ రెడ్డి-సురేఖ దంపతులు వడ్లకొండ వాస్తవ్యులు తమ వంతు సహాయంగా విరాళం 1,00,116/-అక్షరాల ఒక లక్ష నూట పదహార్లు,అలాగే అదే గ్రామానికి చెందిన తక్కళ్ళపెల్లి శ్రావణ్ రావు - అఖిల దంపతులు 51,116 రూ.లు నగదు రూపకంగా ఆలయ కమిటీ నిర్వాహకులకు సోమవారం అందజేశారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట



బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కష్ణ పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని గోలి పెద్దమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో వైద్యశాల యందు చేరగా మెడికల్ ఖర్చుల నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు రాగా వెంటనే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కును అందజేశారు. ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిక్షణం పరితపిస్తూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, పెండెం శ్రీకాంత్, కణతల నాగేందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, మండల మహిళా అధ్యక్షురాలు మద్దెల నాగమణి, ఎండి. మాజితా, నన్నెబోయిన కష్ణ స్వామి, సింగాపురం కష్ణ, తుమ్మల శివ, చిక్కుల్ల వెంకటేష్, తోకల అహల్య, గోపీదాసు వజ్రమ్మ నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

నవతెలంగాణ - ములుగు

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, సి హెచ్ మహేందర్ జి లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (35), ఉద్యోగాలకు సంబంధించినవి (02), పెన్షన్ లు (01),ఇతర శాఖలకు సంబంధించినవి (8), మొత్తం (46) దరఖాస్తులను స్వీకరించడం జరిగినదని తెలిపారు.ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డిఓ సత్యా పాల్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డిఎమ్హెచ్ఓ



అప్పయ్య, ఎస్సీ ఈడి తుల రవి, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర , సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి , మైనార్టీ శాఖ అధికారి ప్రేమలత, జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు 9 మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో పేదలు సుభిక్షం

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-సంగెం.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి తెలంగాణ ప్రభుత్వం పేదలకు 6 గ్యారంటీ పథకాల అమలుకు కంకణం కట్టుకొని, సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ పేదలను సుభిక్షంగా ఉంచే విధంగా, సుభిక్ష పాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 40 మంది లబ్ధిదారుల కల్యాణలక్ష్మి చెక్కులను సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి కౌసల్యాదేవి, మండల స్పెషల్ ఆఫీసర్ వేదవతి, తహశీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీఓ రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, తాజా మాజీ ఎంపీపీ కందగట్ల కళావతినరహరి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అధికారపార్టీ కార్యక్రమంలా....?

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, డి ఆర్ డి ఓ, పిడి కౌసల్యా దేవి సాక్షిగా సంగెం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన అధికారిక కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా నిర్వహించారని తాజా మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు చర్చించుకున్నారు. అధికారులు ఉన్నప్పటికీ వేదిక మీద కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ ఆశీనులవ్వడం అందరినీ విస్మయానికి గురిచేసింది.ఇది అధికారిక కార్యక్రమా? లేక పార్టీ మీటింగా? అని చర్చించుకోవడం కొస మెరుపు.

రుణమాఫీని తక్షణం అమలు చెయ్యాలి

నవతెలంగాణ-మంగపేట

ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం తక్షణం రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు లోడే శ్రీనివాస్ డిమాండ్ చేశారు.పార్టీ కార్యకర్తలతో సోమవారం మండల కేంద్రంలోని తాహశిల్దార్ కార్యాలయం చేరుకున్న శ్రీనివాస్ డిప్యూటీ తాసిల్దార్ నాగమల్లేశ్వర రావుకు రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన రైతు సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వం రైతులందరికీ బే షరతుగా రెండు లక్షల రైతు రుణమాఫీ వర్తింపచేయాలని, ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి గ్యారెంటీలలో రైతు కూలీలకు 12000 రూపాయల నగదుగా ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని అన్నారు. తెలంగాణలో రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను వర్తింపచేయాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో



కిసాన్ మోర్చ మండల ఉపాధ్యక్షుడు చీకట్ల ఏకస్వామి, జిల్లా కిసాన్ మోర్చా సభ్యులు మద్దిని కష్ణమూర్తి,మండల దళిత మోర్చా అధ్యక్షుడు రామటెక్కి సమ్మయ్య, మండల కోశాధికారి బుర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

ఎంపీ పోరిక బలరాం నాయక్ సన్మాన వేడుకలు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్

నవతెలంగాణ- ములుగు

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ధనసరి అనసూయ సీతక్క పుట్టినరోజు వేడుకలను, ఎంపీ పోరిక బలరాం నాయక్ సన్మాన వేడుకలు మంగళవారం ఇంచర్ల ఏంఆర్ ఫంక్షన్ లోని ఘనంగా నిర్వహించడం జరుగుతుందనీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ సోమవారం తెలిపారు. జన్మదిన వేడుకల అనంతరం నూతనంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన పోరిక బలరామ్ నాయక్‌కి సన్మాన కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు.జిల్లా లోని రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, సీతక్క అభిమానులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ హాజరు కావాలని కోరారు.

గురుకులం ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా మల్లంపల్లి కేంద్రంలో నడుస్తున్న బాయ్స్ సోషల్ వెల్ఫేర్ గురుకులం ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ గురుకులంలో అనేక ఇబ్బందులతో విద్యార్థులు చదువుకుంటున్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం హాస్టల ను సందర్శించి, ఈ సందర్భంలో విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకోగా కనీస వసతులు లేవనీ, అదేవిధంగా స్వీపర్లు కూడా లేరనీ, ఎక్కడ క్లాస్ రూమ్స్ అక్కడే విద్యార్థులే క్లాస్ రూమ్స్ ఊడ్చుకోవడం జరుగుతుందన్నారు. వాటర్ కూడా సరిగా రావడం లేదనీ ఇదేంటని ప్రశ్నిస్తే ప్రిన్సిపాల్ ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని విద్యార్థులతో సమాధానం ఇవ్వడం అనేది జరుగుతుం దన్నారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, దిలీప్, వేణు, రాజకుమార్, మోహన పాల్గొన్నారు.

భవాని ప్రవేట్ పాఠశాల ను సీజ్ చేయలి

ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కోకిల బాలు డిమాండ్

నవతెలంగాణ- ములుగు



మండలంలోని మల్లంపల్లి లో ప్రవేట్ పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండల కార్యర్శి కోగిల బాలు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ములుగు మండలంలోని మల్లంపల్లి భవాని ప్రవేట్ పాఠశాల ఇరుకు, ఇరుకు ఉండటం వలన విద్యార్థుల వర్షం వస్తే గ్రౌండ్ నీలు నిలవ ఉండడం వలన విద్యార్థులు కింద పడి గాయాలు అయ్యే అవకాశాలు వున్నాయని అన్నారు. పాఠశాల మరగుదొడ్లు సరి పోను లేవు అన్నారు ,తరగతి గదిలో ఫ్యాన్ లు కూడా సరి పోను లేవు అన్నారు అదేవిధంగా మండలం లోని భవాని ప్రవేట్ పాఠశాల రేకుల షేడ్ తో ఉన్న పాఠశాల వర్షం వల్ల అయినా గాలి దుమ్ముల వల్ల అయినా ఎప్పుడూ ఏ సమయం లో నైన విద్యార్థుల మీద పడే అవకాశలు వున్నాయన్నారు. వెంటనే రేకుల షెడ్డు తో ఉన్న ప్రవేట్ పాఠశాలలను విచారణ జరిపి సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భైరేష్, బాలు, మందపల్లి, స్వామి, రవి తేజ పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

నవతెలంగాణ - పర్వతగిరి

మండల కేంద్రంలో దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పారీ నాయకులు సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికీ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ , యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, జిల్లా కో ఆప్షన్ నెంబర్ సర్వర్, పట్టణ అధ్యక్షులు కుసం రామచందర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మాసాని సువర్ణ, సుల్తానా పాల్గొన్నారు.

కాశీబుగ్గ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను సోమవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వెంకట్రామా జంక్షన్లో పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేయంతో కలిసి మీసాల ప్రకాష్ వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్సార్ ప్రవేశపెట్టిన అభివద్ధి సంక్షేమ పథకాలు నేటి పాలకులకు ఆదర్శంగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందెల లాజర్, జంగం ప్రభాకర్, పప్పు వేణు, సర్దార్ జాస్వీర్ సింగ్, కట్కూరి అన్వేష్, కొండవీటి సదానందం, దౌడు నాగరాజు, శ్యామల, శ్రీనివాస్, రజిత, రమ్య పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని సూరిపల్లి గ్రామంలోని క్రాస్ రోడ్డు సమీపంలో వైఎస్సార్ విగ్రహం వద్ద సూరిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కీ అశోక్ హాజరై వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 108 సేవలతో పాటు అనేక సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందించిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుల కవిరాజ్, మాజీ సర్పంచ్ సింగారపు గీతాభాస్కర్, మాజీ వార్డ్ మెంబర్ ధారావత్ సుధాకర్, గడ్డం రాజు, దొమ్మట అశోక్, నాయకులు పోగుల శ్రీనివాస్, ధరావత్ గౌతం, గనిగంటి శ్రీనివాస్, తాడెం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సంయుక్త రాష్ట్రానికి వైఎస్ఆర్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, బత్తిని మహేష్, ఐలయ్య కుమారస్వామి, వైయస్సార్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజలకు పునర్జన్మ ప్రసాదించిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతిని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.గ్రామపార్టీ నాయకులు సప్పిడి బుచ్చయ్య, బొల్లెపెల్లి అయిలయ్య వైయస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనుముల సుధాకర్, సప్పిడి సాగర్, తాడెం ప్రభాకర్, కుక్కల అశోక్, కుక్కలు శివ,,దాసరి చిన్న కట్టయ్య, అక్బర్. , కురపాటి సదయ్య,దాసరి యాకాంతం,కడగండ్ల యాకయ్య పాల్గొన్నారు.

సంగెం : మండల కేంద్రంలో మండలపార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డా వై ఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వద్దులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జనగాం రమేష్, మాజీ ఎంపిపి కళావతినరహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, యూత్ అధ్యక్షులు ఆగపాటి రాజు, కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చ నాగరాజు, నాయకులు మడత కేశవులు,ఇండ్ల రవి, హరిబాబు, పులిసాంబయ్య, గూడ సంపత్ రెడ్డి, సంధ్యకవిత,రాధికా మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : సమాజం మరువలేని మహనీయుడు జాతి గర్వించదగ్గ నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. సోమవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం. సాంబశివరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ అంటే సంక్షేమ సారధి అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి నాగేశ్వరరావు స్కూల్ అసిస్టెంట్ సరోజా ఎస్ జి టి రామ్ సింగ్ వికాస్ అగ్రీ ఫౌండేషన్ ప్రతినిధులు పూర్ణ ప్రసాద్ తిరుపతిరావు శేషారెడ్డి కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి తొండపు శ్రీనివాసరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : దిగంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ వై.ఎస్.ఆర్ సీఎంగా రాష్ట్రానికి చేసిన సేవలు అమోఘం అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ పథకం, రైతులకు ఏక కాలంలో పంట రుణమాఫీ, 104, 108 అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజ్ రీ-ఇంబార్సుమెంట్ పథకం ద్వారా పేదలకు ఉన్నత విద్యను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, పెండెం శ్రీకాంత్, కణతల నాగేందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, మండల మహిళా అధ్యక్షురాలు మద్దెల నాగమణి, ఎండి. మాజితా, నన్నెబోయిన కష్ణ స్వామి, సింగాపురం కష్ణ, తుమ్మల శివ, చిక్కుల్ల వెంకటేష్, తోకల అహల్య, గోపీదాసు వజ్రమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.






